Reg. No. 1118. విడిపత్రిక అణ్ణార.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 15-5-1944 No. 38

315941

ఇటలీలో మిత్రసేనలకు అఖండవిజయం

పాన్‌సెబాస్టియానో, వెనోట్సా పతనం

కాసినో ప్రాంతాలతీవ్రశత్రుప్రతిఘటన

లండన్, మే 13:

ఇటలీరంగంలో అలెగ్జాండరు చర్యలు మంచి అదుపులోనే జరుగుతున్నవనీ, మిత్రరాజ్యబలములు దండయాత్ర సన్నాహానికి ఉపకరించే ట్లుగానే వున్నవనీ నేడొక బ్రిటిషు మిలిటరీ వ్యాఖ్యాత ప్రకటించాడు. అలెగ్జాండరు సేనలు పాన్‌సెబాస్టియానో అనే ప్రదేశాన్ని, దాని మీది కొండను, గార్‌నదీతీరాన పాన్ ఆంజెలో గ్రామాన్నీ అధీనం చేసుకున్నవని తెలుస్తున్నది. పాన్ ఆంజెలో ఈ సేనలు కబళపరచుకున్న మొదటి జనపదం. గస్తావ్ శ్రేణి బాహ్యరక్షణల విచ్ఛేదం జరిగిందని తెలుస్తున్నది.

నిన్న పగటిపూట అమెరికను భారీ బాంబర్లు దాడిచేసి, చాలించిన అనంతరం పడమటి కోస్తాలోని పిలోంబినో, పాన్ పైఫానో రేవులమీద రాత్రి మళ్లీ దాడులు జరిగినవి.

గస్తావ్ రక్షణశ్రేణిలో గండికొట్టవలెనని, నదులమీదుగా కొన్ని తీరస్థావరాలను మిత్రబలములు పదిలం చేసుకుంటున్నవి.

దామియానో కొండ, మరొకకొండ, వెంటోసా జనపదం మిత్రబల వశమైనవి. వెంటోసావద్ద అతి తీవ్రంగా శత్రువశములు నిరోధం సాగించినవి. సెరాకోలీ కొండను అమెరికనులాంటు దళములు వశపరచుకున్నవి. దామియానో కొండకు ఒకమైలు దక్షిణంగా దీనివున్నది. ఇవి గాక మింటర్నోకు ఉత్తరాన, పశ్చిమాన గల కొన్ని కొండలు మిత్రబలవశమైనవి ఆక్కడక్కడ శత్రుసైనికుల ఎదురు దాడులు వరస, వరసనే జరిగినవి. వాటి నన్నింటినీ మిత్రబలములు జయప్రదంగా డీకొన్నవి. 200 మంది శత్రుసైనికులు ఖయిదీలుగా పట్టబడినారు.

పంచమ అష్టమసైన్య నూతన, విజృంభణ ఆరంభమైన తర్వాత, రోమ్ ఉత్తరాన, దక్షిణాన గల శత్రుస్థావరాలపై జరిగిన దాడులలో, మొదటిపర్యాయం వైమానిక సంఘర్షణలు జరిగినవి. 25 శత్రు విమానాలు ఎదురైనవి. ఇతర చోట్ల జరిగిన మరి కొన్ని సంఘర్షణలలో అయిదారు శత్రువిమానాలు కూలినవి.

కాసినో ఎగువన అష్టమ సైన్యాన్ని శత్రుసైనికులు అమిత మొండిగా ప్రతిఘటిస్తున్నారు. ఫీబ్రవరిమాసంలో కాసినోను రక్షించిన జర్మను ప్రథమ పారాషూట్ డివిజను ఈ ప్రతిఘటనను సాగిస్తున్నది. రాపిడో నదీతీరస్థావరాలు పదిలంచేయబడుతున్నవి. యుద్ధసామగ్రి విశేషంగా అక్కడికి రవాణా అవుతున్నది. గస్తావ్ శ్రేణిలోని ప్రధానశత్రురక్షణలపై నేరుగ దెబ్బ తీయడానికి సన్నాహం జరుగుతున్నది. కాసినోలో మాత్రం పోరులేదు. దానిపై నేరుగా దెబ్బపడదు. గారిగ్లియానో కత్యులో కాస్టెల్‌గోర్టువద్ద జర్మనులు మొండిగాపట్టుపిడక సంరక్షణ యత్నం సాగిస్తూవున్నారు.

రంగంలోని వివిధకర్మలలో పంచమ, అష్టమసైన్యములచర్యలు సంతృప్తికరంగా సాగుతున్నవని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వార్త. జర్మన్‌గుడికొండ్రు అతినిపుణులైనవారున్నారు. యుద్ధరంగమంతటా అనేకప్రదేశాలలో వీరు పాంచివుండి అగ్నివర్షం కురిపిస్తూవుంటారు. ఈ ఆటంకాలన్నిటినీ జయప్రదంగా డీకొని మిత్రదళములు పురోగమిస్తున్నవి.

పోలెండుపై విమానయుద్ధం

లండను, మే 13:

ఉత్తర జర్మనీపై దాడి జరపడానికి భారీబాంబర్ల వెంట వెళ్ళిన ఫైటరు విమానాలు పోలెండు భూభాగంపైకి సైతం చొచ్చుకు పోగలిగినవి. ఫైటర్ విమానాలు ఇంత దూరం ఇదివరకెప్పుడు యూరపులో చొచ్చుకు పోలేదు. పోలెండుపై శత్రువిమానాలు వీటిని ఎదుర్కొన్నవి.

పశ్చిమ యూరప్‌పై జరిగిన మిత్రవిమానదాడులను గురించి బ్రిటిషు విమానశాఖ ఇలా ప్రకటిస్తున్నది. "బాంబర్ విమానాలు నిన్నరాత్రి బెల్జియంలోని లూవెయాన్, హెస్సెల్ట్‌లపై దాడులు జరిపినవి. ఫ్రాన్స్, వాయవ్య జర్మనులపైకూడా దాడిచేసినవి. శత్రు మిలిటరీ స్థానాలు నాశనం చేయబడినవి. ఉత్తర వాయవ్య జర్మనులపై తీవ్రమైన విమానయుద్ధాలు జరిగినట్లు జర్మన్ రేడియో ప్రకటిస్తున్నది.

ఫ్రెంచికోస్తాలో శత్రునౌకల నష్టం

లండన్, మే 13:

ఫ్రెంచికోస్తాకు అవలగా మిత్రరాజ్య నౌకాబలాలు రెండు జర్మన్ నౌకలను, రెండు ట్రాలర్లను నష్టపరిచినవని మిత్రరాజ్య ప్రకటన తెలుపుతున్నది.

హోనాన్ రంగంలోకి జపాన్ సైన్యరాక

లొయాంగ్ పతనం ఆసన్నం : లుఘాయ్ రైల్వే విచ్ఛేదం

చుంకింగ్, మే 13:

చైనాలోని జపాన్ సర్వసైన్యాధిపతి జనరల్ ఘన్‌రోకూ హాటా హోనాన్ రంగంలోకి స్వయంగావచ్చి హాజరైనాడు. పైపింగ్-హాంకో రైల్వేకూడలికి ఇటీవల ఈరంగంలో అమితగడ్డుగా పోరాటం జరిగింది.

చైనాలో జపాన్ సేనల విజయం

చుంకింగ్, మే 12:

హోనాన్ రాష్ట్రంలోని లుంఘాయ్ రైలు మార్గాన్ని జపాన్ సేనలు లొయాంగ్‌కు పశ్చిమంగా 40 మైళ్ల దూరంలో నాకి వేసి, చైనాసేనలు తిరోగమించడానికి వీల్లేకుండా చేసినవని ఈ రాత్రి వెలువడిన అధికార ప్రకటన తెలుపుచున్నది.

లొయాంగ్ పతనం తప్పినట్లే

చైనాలో జపాన్ సేనల విజృంభణను గురించి రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు :

చైనాకు ఆరుసార్లు రాజధానిగా వున్న లొయాంగ్‌పై జపాన్ సేనలు నాల్గుదిశలనుంచీ ముట్టడి జరుపుతున్నవి. లొయాంగుపతనం తప్పనిసరే.

5000 మంది శత్రుసైనికులు మంగళవారంనాడు దక్షిణ పానీనుంచి కిచూనాన్ రాష్ట్రంలో ప్రవేశించడంవల్ల ఈ ప్రమాదం ఏర్పడింది. ఎల్లోనదిని దాటిన శత్రుసేనలు లుంఘాయ్ రైలు మార్గాన్ని మింఘేవద్ద నరికివేసినవి.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, లిమిటెడ్., బాదాల్, లాంబాయి 15. సిల్కు పోస్టు. 158 బి, రాజ్యే ఇ.టి. మద్రాసు.

క్రైమియా యుద్ధ అంతిమఘట్టం

వేలకొద్దీ జర్మన్ సైనికులు రష్యనులకు ఖైదీలుగా చిక్కారు

మాస్కో, మే 13 :

క్రైమియా యుద్ధ అంతిమఘట్టాన్ని గురించి రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: క్రైమియాయుద్ధరంగంలో అంతిమఘట్టం సరిగా 24 గంటలక్రితం సమాప్తమైంది. గత రెండురోజులలో వేలకొద్దీ జర్మన్ సైనికులు ఖైదీలుగా చిక్కారు. భయోత్పాతంవల్ల నాజీసైనికులు రష్యనులకు ఖైదీలుగా చిక్కిన ఆదృశ్యాలు చూసేవాళ్లకు చాలా ఆసహ్యభావాన్ని కలిగించినవని సోవియెట్ సైనికోద్యోగి తెలియజేస్తున్నాడు.

రష్యన్ సేనలు సెబాస్టపోల్‌పై దాడి ప్రారంభించిన తర్వాత జర్మనులు కెర్సొనీస్ అగ్రం వద్ద వున్న గోర్నాయా కొండల ప్రాంతాన్ని పట్టుకు ప్రాకులాడాలని తాపత్రయపడ్డారు. గోర్నాయా కొండల ప్రాంతం విస్తీర్ణం 20 చదరపు మైళ్లు వుంటుంది. క్రైమియాలో అక్కడక్కడ మిగిలివున్న జర్మను సైనిక దళాలను ఎలాగైనా తప్పించాలన్నదే నాజీల ఉద్దేశం. 48 గంటల వ్యవధిలో జర్మన్ ప్రతిఘటన అంతం చేయబడింది. నాజీ సైనికదళాలకు దళాలే రష్యనులకు లొంగిపోయినవి. కెర్సొనీస్ అగ్రాన్ని రక్షించడానికి జర్మనులు ఇటీవలనే మే 8 వ తేదీనే అదనపు బలాలను తెచ్చినట్లు యుద్ధఖైదీలు తెలియజేస్తున్నారు. కెర్సొనీస్ అగ్రాన్ని రక్షించడమూకోసంలో జర్మనుల ఉద్దేశ మేమిటో మొత్తంమీద విచిత్రంగానే వున్నది.

1944 లో జరిగిన ఈ క్రైమియా దండయాత్ర యుద్ధచరిత్రలో రెండు కారణాల వల్ల ప్రాముఖ్యం వహిస్తుంది: (1) ప్రధాన భూభాగాన్ని నాజీ ఆక్రమణనుంచి త్వరితగతిని విముక్తిచేయడం; (2) జర్మనులు పలాయనం సాగించకుండా అడ్డుపడి, వారిలో అధికభాగాన్ని సర్వనాశనం చేయడం.

"మార్పులేదు"

మే 13 వ తేదీన రష్యన్ భారీవిమానాలు లాట్వియాలో ద్విన్‌స్క్ రైల్వే జంక్షనువద్దవున్న రైలుబండ్లపైనా, మందుగుండు గిడ్డంగులపైనా దాడులు జరిపినవి. ఎస్టోనియాలోని డోర్పాట్ రైల్వేజంక్షను కూడా ఇదేమాదిరి దాడులకు గురిఅయింది. మిగతారంగాలలో మార్పేమీ లేదని సోవియటు రాత్రి ప్రకటన తెలుపుతున్నది.

జర్మన్ ఎదురు దాడి

స్టాలిన్లావోవ్‌కు ఆగ్నేయంగా జర్మను కాల్బలదళాలు జరిపిన ఎదురు దాడి తిప్పివేయబడింది. మే 11 వ తేదీన సోవియటు విమానాలు ఉత్తరనార్వే మార్గాన వస్తున్న జర్మను నౌకాదళంపై దాడులు జరిపినవి. 8 శత్రునౌకలు ముంచబడినవి. ఇంకా రెండు దెబ్బ తిన్నవి.

రెండవరంగానికి బ్రిటిషుసన్నాహాలు

లండన్నుంచీయా, మే 13:

రెండవరంగం ప్రారంభంకాగానే, ఫ్రాన్సులోనూ, ఇతర ఆక్రమితరాజ్యాలలోనూ పారిశ్రామికసంపదను, వ్యవసాయ ఫలసాయాలను జర్మనులు తప్పక సర్వనాశనంచేయడానికి ప్రయత్నిస్తారు. కాబట్టి అప్పుడు ఏర్పడే వివిధ సమస్యలను ఎదుర్కొనడానికి బ్రిటనులో సర్వసన్నాహాలను జరుపుతున్నారని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

అంతర్జాతీయ కార్మిక సమావేశానికి వచ్చిన ఫ్రెంచి ప్రతినిధి అల్బ్రెట్ టిక్స్‌నీ రాయిటర్ విలేఖరికి తెలియజేసిన విశేషాలు ఇవి: — "జర్మనులు ఫ్రాన్సులోని ఫ్యాక్టరీలను, వంతెనలను, విద్యుత్కేంద్రాలనే గాక, పోలాండులో సైతం మందు గుండు గనులతో మాటుపెడతారు. ఈ విషయానికి ట్యూనీషియా యుద్ధమే నిదర్శనం. మిత్రసేనలు ప్రారంభించే దండయాత్రలో విపరీతమైన నష్టాలను కలుగజేయడమే శత్రువుల ఉద్దేశమై వుంటుంది. శత్రుకుతంత్రాలను ఎదుర్కొనడానికి సన్నాహాలన్నిదాదాపు పూర్తి అయినవి. శత్రు ఆక్రమణనుంచి విముక్తి చేకూరిన ప్రాంతాలలోని ప్రజలకు ఆహారం, దుస్తులు మొదలైనవాటిని సరఫరా చేయవలసివుంటుంది!

రెండవరంగం కోరక్కై బ్రిటిషుప్రజల ఆతురత

లండను, మే 13:

బ్రిటనులో ఎక్కడబట్టినా ఈ వారాంతంలో రెండవరంగం చర్చే. బస్సులలో రైళ్లలో, క్లబ్బులలో, దుకాణాలలో అన్నిచోట్ల ఇదేచర్చ. ఎప్పుడెప్పుడు రెండవరంగం ఆరంభమవుతుందా? అని అందరు నిరీక్షిస్తున్నారు.

తుపానులో నౌకానష్టం

వాషింగటను, మే 13:

స్కాట్లాండుసమీపంలో ఒక అమెరికను నౌక ప్రయాణం చేస్తుండగా పెద్ద తుపానువచ్చి నాశనంచేసిందని నౌకాశాఖ ప్రకటిస్తున్నది. బ్రిటనులో పరుకుదించి స్వదేశానికి మరలి పోతూవుండగా ఈ ప్రమాదం సంభవించిందట.

జాతీయరక్షణ మండలి సభ్యుల పర్యటనం

బాగ్ బాద్, మే 13:

వైస్రాయి జాతీయరక్షణమండలి సభ్యులు మధ్యప్రాచ్యాలలోని భారతసైనికులను పక్షంరోజులపాటు పరిశీలించి రాయల్ విమానంలో బాగ్దాదును తిరిగివచ్చారు. పర్షియా, ఇరాకులలోని భారతదళాలను వీరు చూశారు.

ఇండియా కోర్కెను బ్రిటన్ తీరుస్తుంది

ప్రవాసంలోని ఆగాఖాన్ ప్రసంగం



మాంట్రియో, మే 13:

స్విట్జర్లాండ్‌లో ప్రవాసంలో వున్న ఆగాఖాన్‌గారు భారతదేశాన్నిగూర్చి నేడు రాయిటర్ విలేఖరితో ఇట్లనికి "జాతిమతవిభేదం లేక ఘోరత్రజలలో అన్నపరులు కోరేకోర్కెలను బ్రిటను మన్నించి, న్యాయంగా వర్తిస్తుందని నా విశ్వాసం."

ఆగాఖాన్‌గారికి ప్రస్తుతం నుమ్మపు పండెములు లేవుగనక, గోల్ఫ్‌ఆటతో, సంగీతవినోదతో వారు ప్రొద్దుపుచ్చుతున్నారు. జర్మనులబారినుండి క్షేమంగా తప్పించుకుని ఈయన ఈదేశం చేరుకున్నాడు 1940 జూన్‌లో ఫ్రాన్సులోకి జర్మనుసైన్యం చొచ్చుకవచ్చింది. ఆగాఖాన్ గారు ప్రయాణం కట్టినారు. జర్మనులు తరుముకు వెంటబడినారు. "కొంచెంలో తప్పించుకున్నాను. సరిహద్దువద్ద నా రోల్స్ రాయిస్ కారు వారికి చిక్కిపోయింది. కాని మాబృందం అంతా భద్రంగా సరిహద్దు దాటివచ్చి ఈ దేశంలో పడింది అని ఆగాఖాన్ గారు ఆదృశ్యాన్ని వర్ణించారు.

డేనిష్ ప్రజలకు మరణదండన

స్టాక్‌హోం, మే 14:

మిత్రరాజ్యాలపట్ల అనుకూలవైఖరిని కనబరచారనే నేరంకింద నల్గురు డేనిష్ వ్యక్తులకు మరణదండన, ఇంకా విడుదలకి దీర్ఘకారాగార శిక్షలూ విధించబడినవని డేనిష్ అధికారప్రకటన తెలియజేస్తున్నది.

ఇండియా పరిశ్రమలు బ్రిటిష్ వ్యాపారం

లండను, మే 13:

ఇండియా చాలముఖ్యపరిశ్రమలను స్థాపించే ప్రయత్నం జరుగుతున్నది గనక, ఇకమీద ఇండియా డిమాండును సరిగాకని పెట్టి వర్తించకపోతే, వ్యాపారంలో బ్రిటనుకు రావలసిన భాగంరాదని 'మాంచెస్టర్ గార్డియన్' పత్రికలో బ్రిటిష్ వ్యాపారస్థులకు హెచ్చరిక జేశారు. భారతపారిశ్రామికుల లంపెను ప్రయాణం ఈ సందర్భమై ప్రస్తావనకు తేబడినది.

2000 మంది గ్రీక్ ప్రజలచిత్రవధ

కైయిరో, మే 14:

గ్రీక్ గ్రామాలలో ఒక జర్మనుసేనానీ, అతడి కింద పనిచేసే ఇద్దరు ఆఫీసర్లకు హత్యచేశారనే నేరం కింద జర్మనులు రెండే రెండు రోజుల వ్యవధిలో 2000 మంది గ్రీక్ ప్రజలను చిత్రవధ చేశారని హెల్లెనిక్ న్యూస్ సర్వీస్ వార్త తెలుపుతున్నది.

పంజాబులో కొత్తమంత్రుల నియామకము

లాహోరు, మే 13:

పంజాబుగవర్నరు ఖానుబహద్దూరు నవాబు సర్ మహమ్మద్ జమాల్ ఖాను గారిని, మేజరు నవాబు ఇసిక్ హుస్సేను గారిని మంత్రులుగా నియమించెనని నేటి సాయంత్రము వెలువడిన ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. వీరితో మంత్రులు ఏడ్గురగుదురు. ఈ ఏడ్గురిలో నలుగురు మహమ్మదీయులు, ఇద్దరు హిందువులు, ఒకడు సిక్కు. క్రొత్తమంత్రులిద్దరు నేడు ప్రభుత్వభవనము నందు రాజభక్తిప్రమాణముగైకొని తమ ఉద్యోగముల స్వీకరించిరి.

గాంధిజీ మౌనవ్రతం

15 రోజులవరకూ ఎవ్వరితో మాట్లాడరు

పూర్తివిశ్రాంతి కిది అవసరమని డాక్టర్ల ప్రకటన

బొంబయి, మే 14:—గాంధిజీ ఒకపక్షంరోజులు మౌనవ్రతం అవలంబిస్తారు. నిరంతర విశ్రాంతికే ఈ మౌనవ్రతావలంబనము.

డా॥ గిల్డర్, డా॥ సుశీలనాయరుగార్లు గాంధిజీ ఆరోగ్యంగురించి నేడు గావించిన ప్రకటనవల్ల నిన్న ఉదయం ప్రశాంతంగా గడిచిందనీ, గతరాత్రికూడా సుఖప్రదంగానే వుందనీ, ఇవాళవుదయం, ఎక్కువ విశ్రాంతి పొందినట్లున్నారనీ తెల్పుతూ 'నిరంతరాయమగు విశ్రాంతి కలుగగలందులకై ఒక పక్షంరోజులు మౌనవ్రతం పూనుతారనీ, వారి ఆరోగ్యాని కిది ఏవిధంగా నైనా అననుకూలమైనప్పుడు మౌనవ్రతం మానివేస్తారు' అనీ వివరించింది.

అ. ప్రె.

జుహులో గాంధీజీ దైనిక చర్య

బొంబాయి, మే 13:

మహాత్ముని చూడవచ్చినవారిని, మిత్రులను నియమించు ప్రయత్నములు నిన్న అత్యంత జయప్రదముగా జరిగెను. మహాత్ముని కుటీరద్వారమువద్ద శ్రీమతి సరోజినీ నాయుడు, శ్రీ శాంతికుమార్ మురార్జీ ప్రభృతులు కావలికాచిరి. అమెరికను విలేఖరి యొకడు గాంధిగారిని చూడగోరెనుగాని, ఆతని లోపలికి వెళ్లనివ్వలేదు.

మహాత్ముడు నిన్న సాయంత్రము నూలు వడికెను. పత్రికలు చదివించుకొని వినెను. ప్రార్థనాసమయమున చాలమంది జనము సమావేశమైరి.

కస్తూరీబాయ్‌గాంధి స్మారకనిధికార్యదర్శియగు ఏ. వి. థక్కరుగారు నిన్న గాంధిగ్రామము దర్శించిరి.

మోగాంగ్‌లో మిత్రపురోగమనం

ఇంఫాల్‌రంగాన తీవ్ర శత్రుసంరంభం

బిషణ్‌పూర్‌వద్ద యుద్ధం సాగుతూవుంది

కలకత్తా, మే 13:— మోగాంగ్‌రంగాన మాల్కాంగ్‌వద్ద $4\frac{1}{2}$ గంటలు యుద్ధంచేసి మిత్రసేనలాగ్రామాన్ని చుట్టుముట్టడం, పాలెల్‌వద్ద శత్రుసేనలు మిడతలదండ్లలావచ్చి మిత్రఫిరంగులబారిని పడటం, బిషణ్‌పూర్‌రంగాన యుద్ధం సాగుతూవుండటం - ఇవీ ఇవాళ యుద్ధ విశేషాలు.

అ. ప్రె. యుద్ధవిలేఖరి గోపాల్ ఇల్లా వ్రాస్తున్నాడు : ఇంఫాల్‌కు దక్షిణంగా మాల్కాంగ్ మూడు మైళ్లలో వుంది. పెద్దరస్తాకు మోగాంగ్‌నదికి మధ్య దట్టమైన అరణ్యం ఎదురుగుండా వెళ్లి కొట్టడానికి అడ్డుగావుంది తూర్పుదిశను వరిచేలూ, అక్కడక్కడ తుంగ, దొంగపూలవున్నయి. వెనుక నేర్చుకున్న పాఠంతో, ఈసారి జాగ్రత్తగా మంచి టాంకుదళాన్ని తీసుకొని ఆ అడవిని చుట్టుముట్టవెంచాం. ఒక దళం అడవిని చుట్టింది. ఇంకోదళం పూనినిచుట్టి మాల్కాంగ్‌లోని శత్రుసేనను ఎదగట్టింది. ఈ లోపున మన విమానబలగాన్ని పంపించి శత్రురక్షణ స్థానాల్ని చిత్రగట్టివచ్చాం. శిరంగిదేం గుండ్లు గుమ్మరించింది. ఇంకేమిటి — అన్నివిధాలా పలితే లేకుండా వ్యూహాన్ని అమలుపరిచాం. తరువాత మన పదాతిదళం వచ్చి మల్కాంగ్‌దాకా శత్రుసంహారకార్యక్రమం చుట్టుకొని ఆ ప్రదేశాన్ని ముట్టడి వేసింది. ఇది ఇహానో ఇంకా న్సేపులోనో మన చేతిలో పడుతుంది. ఇక్కడికి కామయాంగ్ దక్కడ 15 మైళ్లేగా!



అధికార ప్రకటన

మోగాంగ్‌రంగాన మల్కాంగ్ హెలన్ నదీతీర గ్రామం. ఇక్కడికి దక్షిణాన స్టిల్వెల్ సేనలు ఒక మైలు లోకి వచ్చినవు. విమానాలతోనూ టాంకులతోనూ శత్రువు భీకరం కట్టిస్తున్నయి. అదేక టాంకుబృందం శత్రుస్థానాలు ఆణచివేశారు. మోగాంగ్‌నకు తూర్పున కొమయాంగ్‌కు పడమైల్లలో శత్రువు తిష్ఠవేశాడు. కాని వాడే నష్టపరాలని వచ్చింది. ఇద్దరు సేనానులను మనం పట్టుకున్నాం. మాంపిన్ ఉత్తరాన నాల్గు మైళ్లలో వున్న టాంకాలు మన చేతుల్లోకి వచ్చింది. మైగాంగ్‌లు ఒక ఏరు దాటి దక్షిణాన ఒక మైలు పడివారు. పోర్టుహెడ్డులోయలో వారా దక్షిణాన

2 పేజీ చూడుము

పైసా లేకపోతే కాగితాలు అచ్చువేయక తప్పదు

యుద్ధమంత్రి సర్ జేమ్స్ గ్రిగ్ హెచ్చరిక

బ్రిస్టల్, మే 13:

ఇన్‌ఫ్లేషన్ (అధిక చలామణి) అనర్థాన్ని గురించే నేడు బ్రిటిషుయుద్ధమంత్రి సర్ జేమ్స్ గ్రిగ్ ఒక సభలో ఇలా ప్రకటించాడు: "ప్రభుత్వవ్యయానికి తగినంత డబ్బు పన్నులమూలంగా గానీ, ఋణముల రూపేణా గానీ లభ్యం కాకపోతే, కాగితాలు అచ్చువేసి పంచక తప్పదు. ఈ కాగితాల నవకాతల బంగారు, వెండి విలువ ఏమీ వుండదు. ఈ విధంగా కాగితాలు అచ్చువేసి పంచడం మహాఘోరమైన అధిక చలామణికి దారి తీస్తుంది.

"గవర్నమెంటుకు డబ్బు లేకపోతే అధిక చలామణి ప్రయత్నమైనా చేస్తుంది, లేదా బ్రిటిషు యుద్ధకృషిని తగ్గిస్తుంది. మొదటిది సరే కష్టపని. రెండవది అమిత కష్టపని."

బ్రిటిషు విదేశాంగ ఆర్థికస్థితిని సర్ జేమ్స్ గ్రిగ్ ఇలా వివరించాడు: 'విదేశాలలో పెట్టుబడిపెట్టి సాగిస్తూవచ్చిన వ్యాపారంలో చాలా భాగం బ్రిటను అమ్మివేసుకున్నది. యుద్ధానికి ముందు ఇండియా కొన్నికోట్ల పౌనులు బ్రిటనుకు బాకీవుండినది. ఆ బాకీ అంతా ఇండియా చెల్లించింది. పైగా ఆ దేశం పేరిట లెక్కలో చాలామొత్తం జమచేసింది. ఇంకా ఇతరదేశాలలో బ్రిటనుకు చాలా అప్పులు తేలినవి. యుద్ధానంతరం వాటిని తీర్చవలసివుంటుంది. బ్రిటనుకు ఆ దేశాలలో ఆదాయంవచ్చే బాపతు వ్యాపారం పోయి అప్పులు కడకు మిగిలిన వంటే, ఇక చాలాశ్రమించి, బ్రిటిషు ఎగుమతి వ్యాపారాన్ని పునర్నిర్మాణం చేసుకోవలసి వున్నదన్నమాట'

హోమియో పతిక్
మందులు
భారత్ హోమియో ఫార్మశీ
పోస్టు బాక్సు - 88. లక్నో

కావలెను

నిపుణులగు, టర్నర్లు, మోల్డర్లు, ఫిట్టర్లు, టింకరులు, కమ్మరులు మూకు వెంటనే కావలయును. దరఖాస్తులు స్వయముగా గాని టపాలులో గాని ది 15-5-44 తేదీలోగా యీ దిగువ అడ్రెసుకు పంపవలెను.

పి. గోవిందరాజు లండు సన్సు, ఇంజనీర్సు, గుంటూరు.

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3 నెలలకు సం॥ నకు 2%
4 ,, ,, 2¼%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 30-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎస్. గోపాలఅయ్యర్, కార్యదర్శి.

ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ తాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు ఉపయోగించుడు.

టమిల్ నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తిపాలపెట్టె 278,
ఎగ్మూరు : : మద్రాసు.

కెమిస్టు లందరివద్ద దొరకును.



గొప్పరకం గడియారాలు



జాపర్ అండ్ లెదర్ బెల్టింగు స్వయ తయారీలు. వేళ కరిగా పాడును 3 సంవత్సరాలు గ్యారంటీ. గ్రీటింగుకార్డు. సంస్థవారి టీ నలుపరకము చేతిగడియారము రూ. 14-8. మేలురకము రూ 16-8. స్త్రీలవైజు రూ. 18. రోల్డు గోల్డు రూ 22. క్వాంక్యాబర్ రూ 25 మేలురకం రూ 30. రోల్డుగోల్డు 10సం రూ 35. మేలురకం రూ 38. పోస్టేజి అ.10 వేరు. వీ 2 గడియారాలకై పడ్డవి రు. ప్లాటులో బుంటేసినపుడు పంపబడును.

H, DAVID & Co,
(A. M,) Post Box No, 11424.
Calcutta,

HONEY
Naturestonic
FOR YOUNG & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

సంగ్రామానంతర పునర్నిర్మాణ విధానం

ప్రత్యేకంగా ఒక శాఖ వుండాలి

బొంబాయి, మే 13:

భారత పారిశ్రామిక పునర్నిర్మాణ విధానములనుగురించి ఆలోచించుటకు, ఒక ప్రత్యేక శాఖ నేర్పరుచు, ప్రభుత్వ కార్యక్రమం దొకరిని ప్రత్యేకముగ నాశాఖకు సభ్యునిగ నియమింపవలెననియు గోరుచు, అఖిలభారత పారిశ్రామిక సంఘమువారు రాజప్రతినిధికి విజ్ఞప్తి నంపిరి. అ. ప్రె.

భీమాకంపెనీల సమస్యలు

పెట్టుబడి నిబంధనల మార్పాలి

ఆర్థికశాఖవారి ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, మే 13:

"ఈదేశంలో భీమాకంపెనీలు ప్రస్తుతం విశేషంగా జీవిత భీమా వ్యాపారాన్ని మాత్రమే చేస్తున్నా, కొలదికాలంలోనే ఇతర రంగాలకుగూడ వ్యాపించి దేశార్థిక పునర్నిర్మాణానికి అపారంగా తోడ్పడుననుటకు సందేహంలేదు."

అఖిలభారత భీమాకంపెనీల సమ్మేళనంవారు సగిన విందు సందర్భమున ప్రసంగిస్తూ, వాణిజ్య సభ్యుడగు సర్ అజీజుల్‌హక్‌గారు పై విధంగా ఉద్బోధించారు.

సమ్మేళనాధ్యక్షుడగు ఎం. ఎస్. నేత్‌గారు, అతిథులనాహ్వానిస్తూ బొంబాయి అగ్నిప్రమాదాన్నిగురించి ప్రస్తావించి, భారతీయ భీమాకంపెనీలు, పట్టాదారుల యెడల తమ బాధ్యతలను నిర్వహించడానికి 'ఏమాత్రం వెనదీయవని ప్రకటించిరి. భారతజాతీయార్థికాభివృద్ధికి తమ శక్తి నంత నుపయోగించి కృషిసల్పుటకు భీమాకంపెనీలు సిద్ధముగనున్నవి. కాని, భీమాకంపెనీలీవిషయంలో చాల ప్రతిరోధాలు నెదుర్కొనవలసి యున్నది. అందులో మొదటిది పెట్టుబడులనుగురించి, మిగిలిన పరిశ్రమల సందర్భమున, కొత్త కంపెనీలను స్థాపించునపుడు, కొత్తపెట్టుబడుల నాకర్షించవలసి వచ్చినపుడు, కంపెనీల దరఖాస్తులను ఒక్క అధికారి మాత్రమే పరిశీలించి నిర్ణయిస్తాడు. భీమాకంపెనీల దరఖాస్తులటులగాక, ఒకరితరువాత నొకరుగా ముగ్గురు అధికారుల అగ్నిపరీక్షల నుండి బయలుపడవలసివుంది. మొదట భీమాకంపెనీల నూపరింటెండెంటును, తరువాత రిజర్వు బాంకును, తరువాత కొత్తపెట్టుబడుల ఎగ్జామినరును సంతృప్తిపరచేసరికి తల ప్రాణం తోకకువస్తున్నది. భీమాకంపెనీలు తమ సొమ్మును ప్రభుత్వంవారిచే ఆమోదింపబడిన పత్రాలలో చాలభాగం పెట్టుబడి చేయవలెనను నిబంధన, రెండవది. ఈ పత్రాలలో పెట్టుబడి చేయవలసిన మొత్తాన్ని తగ్గింపవలసినదని భీమాకంపెనీలు నెత్తినోరుకొట్టుకొనుచు చాలకాలంగా మొరపెట్టుకొనుచున్నవి. అయినా ఇదు తా అరణ్యరోదనంగానే వుంది. వాణిజ్యసభ్యులు మా మొరనాలకించినా ఆర్థికశాఖ హృదయాన్ని మాత్రం కరగించ లేకుండా వున్నా భీమాకంపెనీలు చెల్లింపవలసిన ఆదాయపుపన్ను విషయమున గూడ ప్రభుత్వంవారు న్యాయంకలుగజేయవలసివుంది.

వాణిజ్యసభ్యుడు జవాబుసగుచు, భీమాకంపెనీల సూపరింటెండెంటు పదవియందు ఆక్షయయోగ్యులయిన నక్కరలేదనువాదము నంగీకరింపజాలమనిరి.

స్టాలిన్ ఆహ్వానంపై జాక్ స్టన్ రష్యా ప్రయాణం

న్యూయార్క్, మే 13:

అమెరికా వ్యాపారమండలి అధ్యక్షుడు ఎరిక్ జాక్‌స్టన్ తను వచ్చేఆదివారం రష్యాకు ప్రయాణమై వెళ్లుతున్నట్లు నేడు పత్రికావిలేఖరులతో చెప్పినాడు. మార్షల్ స్టాలిన్ ఆహ్వానంపై ఈయన రష్యాకు వెళ్లుతున్నాడు. రష్యా-అమెరికా విమానయానానికి ప్రయోజనకారి అయినది. పరిశీలించ వలెనని ఈయన సంకల్పించినట్లుకూడా తెలియజేశాడు.

పార్లమెంట్ ఆహ్వానం: కాంగ్రెస్ తిరస్కారం

వాషింగ్‌టన్, మే 13:

తమ పార్లమెంటుకు అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు)నుండి ఒక ప్రతినిధి బృందాన్ని పంపమని బ్రిటిషువారు కోరినకోర్కెను నిరాకరిస్తూ సెనెట్ విదేశాంగ వ్యవహార కమిటీ నిర్ణయించింది.

బట్టలధరల కంట్రోలు అమలు

అధికారుల కృతనిశ్చయం

కోటాపద్ధతి-చెన్నరాష్ట్రములో ఏర్పాటులు

మద్రాసు, మే 13:

నూలు, బట్టల వర్తకములో దొంగవ్యాపారాలను అణచివేయడానికి అధికారులు కఠినమైనచర్యల దీసుకొనుటకు నిశ్చయించారు. దాని ఫలితమే, ఇటీవల మదరాసు రాష్ట్రీయ టెక్సటైలు కమిషనరు కొందరు వర్తకుల మీదరెండు మిల్లుల మీద గైకొనిన చర్య.

ఇటీవల ప్రకటింపబడిన మదరాసుబట్టల కంట్రోలు ఆజ్ఞలవలన - నూలు, బట్టల వ్యాపారవిధినిషేధాలు, కమిషను యేజెంటులకు గూడా వర్తింపచేయ బడ్డాయి. బ్రోకరులు, దొంగవ్యాపారానికి విశేషంగా తోడ్పడుచున్నందువలన వారిని గూడ ఈ నిబంధనలలోనికి దెచ్చుచు మరియొక ఉత్తరువు గావింపబడెను. ఆయుత్తరువువలన, బ్రోకరులుగూడ, తమ వ్యాపారమునుగురించి, రోజువారీ చిఠాలను వ్రాసియుంచాలి.

కంట్రోలునియమాలను కఠినంగా అమలుజరుపుటకు ప్రభుత్వంవా రిటీవల సిబ్బందినిగూడ అధికంచేశారు. బట్టలను నూలును నిర్ణీతమగు వెలకు విక్రయింపబడునటుల చూచుటకు త్వరలోనే కట్టుదిట్టములు గావింపబడును.

కమిషనరుగారు, ఆస్సోసియేటెడు ప్రెస్సు విలేఖరితో మాట్లాడుచు ఇంతవరకు ముద్రవేయబడుని వరకును, ముద్రవేసి విడుదల చేయుపని త్వరితముగ జరుగుచున్నదని తెలియజేశారు. బహుశా ఈ పని నెలాఖరుకు ముగియవచ్చు.

ఇదిగాక ప్రతిప్రాంతానికీ "కోటా" పద్ధతిని అమలుజరుపుటకు అవసరమగు లెక్కలనుగూడా అధికారులు సేకరిస్తున్నారు. ఈలెక్కలనుబట్టి (1) బట్టల సప్లైలోటుగనున్న ప్రతిప్రాంతానికి న్యాయమగునంత మిల్లుబట్ట నూలు అందుబాటు అగునటుల జూచుట, (2) రైల్వేలకై అనవసరమగు వత్తిడికలుగకుండ జూచుట ప్రభుత్వంవారి యుద్దేశం. ఈరాష్ట్రానికిటీవల సమృద్ధిగానే బట్టలునూలు దిగుమతి అయినవి. కోటాపద్ధతిక్రింద ఇకమీద సప్లైలు నిరంతరంగా వుంటాయి కనుక ఏ విధమగు ఇబ్బంది వుండదు.

చిత్తూరు తాశీల్దారుకు 18 నెలల కఠినశిక్ష

రు 500 జరిమానా

చిత్తూరు, మే 13:

చిత్తూరు తహశీలుదారు పాపయ్యనాయుడుగారికి ఇక్కడి సబ్ డివిజల్ మేజస్ట్రేటుగారు ఒక్కొక నేరంక్రింద (మొత్తం మూడునేరాలు) 18 నెలల కఠినఖైదు విధించారు. ఇంతేగాక, రు 500 ల జరిమానాను, జరిమానా చెల్లించని పక్షంలో ఇంకా నాల్గునెలల కఠినఖైదును కూడా విధించడమైంది. మూడునేరాలకింద విధించబడిన శిక్షా 18 నెలల వ్యవధిలోనే పూర్తి అవుతుంది.

లంచంపుచ్చుకొన్నారనే కారణంపైనా, ఇండియా రక్షణ నిబంధనలను ఉల్లంఘించారనే కారణంపైనా, పాపయ్యనాయుడుగారిపై కేసులే బడింది. లంచాలుపుచ్చుకొనే ఉద్యోగులు ఎవరోకని పెట్టడానికి జిల్లా అధికారులు చిత్తూరు - కాట్పాడిరోడ్డుపై పన్నిన పన్నాగం, జనవరి 8-వ తేదీ రాత్రి పాపయ్య నాయుడుగారు జరిపిన తతంగం పాఠకులకు తెలిసినదే. (స్వ. వి)

ఖద్దరు పరిశ్రమ

నంద్యాలలో ప్రారంభోత్సవం

నంద్యాల, మే 11:

కర్నూలుజిల్లా ఆంధ్రమహాసభ క్షామనివారణ సంఘమువారిచే యిచట నెలకొల్పబడిన ఖద్దరు పరిశ్రమ ప్రారంభోత్సవము, ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి యగు శ్రీయుత గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిచే గత శుక్రవారమున యిచటి శ్రీనివాసవీ భవనమునందు జరుపబడెను. శ్రీయుత కాదరబాద్ నరసింగరావుగారు ఆ సమావేశమునకు అధ్యక్షత వహించిరి. జిల్లా క్షామనివారణ సంఘ కార్యనిర్వాహకసు అధ్యక్షులగు శ్రీయుత రాజా పెద్దసుబ్బాయుడుగారు చదివిరి.

మహాత్మాగాంధిగారి అనారోగ్యము యెడ తమ ఆందోళనను వెలిబుచ్చి, వారి శీఘ్ర ఆరోగ్యమునకై ప్రార్థించుచూ ఒకతీర్మానము పైసమావేశమున గావింపబడెను.

గాంధిజీ జపాన్ పక్షపాతి కాదు

భారత ప్రతిష్టంభనా పరిష్కారానికి మార్గం

హోరేస్ అలెగ్జాండర్ గారి సూచనలు

లండను, మే 12:

ఆంగ్ల-భారత సంబంధముల గురించి బ్రిటనులో రెండు అభిప్రాయము లున్నవి అని హోరేస్ అలెగ్జాండరుగారు "ట్రిబ్యూనలగాయతు భారతదేశం" అనే గ్రంథంలో చెప్తున్నారు.

మామూలు సామ్రాజ్యవాదులు భారతదేశం బ్రిటిషుసామ్రాజ్యంలో వొకభాగం అనీ, మున్ముందుకూడా ఇండియా,ఇంగ్లండు ఆధారపడివుండితీరుతుందనీ భావించుచున్నారు. ఇదొక ముఠా. రెండవముఠావారు-వీరు మంచి శక్తివంతులుకూడా. వీరి వాణి ఇటీవలతరచు వినిపించుతూ వుంది. ఏమంటారంటే, బ్రిటిషు సామ్రాజ్యంలో భారతదేశం ఒకభాగంగా వుండజాలదనీ, తిరుగుబాటుచేయు భారతదేశంలో పోలీసుపని చేయుట కష్టతరం కాకముందే బ్రిటిషువారు వైదొలగటం మంచిదనీ, అంటున్నారు. ఈ రెండు అభిప్రాయాలు సరియైనవిగావు. సంకుచిత దృక్పథజనితములు. యదార్థంమీదా, సత్యంమీదా ఆధారపడలేదీ అభిప్రాయాలు.

ఇతర డొమినియన్లకూ ఇండియాకూ సామ్యంలేదు. భారతదేశం బ్రిటిషు డొమినియను కాజాలదు. నేటి ఆధిపత్యంతొలగి ఆర్థిక, సాంఘిక; రాజకీయ విషయములలో భాగస్వామ్యసద్ధతి ఏర్పడాలి. లేకుంటే జాతివిధ్వంసాన్నే మనం ఎదురుచూడవలసివుంటుంది.

సరియైన ఆంగ్ల-భారత భాగస్వామ్యం ప్రపంచ ఐక్యతకు ఆధారం కాగలదు. ప్రస్తుత పరిస్థితులలో మార్పు రావలంటే గాంధిజీ మానసిక దృక్పథం మార్పు చెందాలి. బ్రిటిష్‌వారు తమపైఅధికారులని గాక, భారతప్రజల సేవకులే అనే అభిప్రాయం గాంధీజీకి కలగాలి. దారిద్ర్యాన్ని నిర్మూలించడంలో గాంధీజీ సహకారాన్ని పొందగలిగితే మొత్తంమీద కాంగ్రెస్ అంతా అమాగ్గాన్ని అనుసరించేలా గాంధీజీ చేయగలడు. ఏ ఇంగ్లీషుప్రముఖునికన్నా కూడా భారతీయుల ఆర్థిక సాంఘికావసరములనుగురించి, గాంధిజీకి ఎక్కువ తెలుసు అని మనం గుర్తించాలి. తరువాత గాంధిజీ జపానుకు అనుకూలురుగారనీ మిత్రమండలితో సహకారం జేయు ఏజాతీయప్రభుత్వానికైనా స్తోమతు ఇస్తారని మనం గ్రహించాలి. మూడవసంగతి ఏమంటే లీగ్-కాంగ్రెసులమధ్యగల పరస్పర అనుమానాలు మార్పుచెందాలి"

ఈపుస్తకంలో నాయకుడు గాంధిజీ ఇంతవరకూ గాంధిజీగూర్చి లండనులో ప్రచారమవుతూన్న అపోహలు తొలగుటకీ గ్రంథం వుపయోగపడగలదు అని 'హిందూ' లండనువిలేఖరి వ్రాయుచున్నాడు.

అలెగ్జాండర్ గారింకా ఇలా వ్రాసినారు. "గాంధీజీ అభిప్రాయాలను తెలుసుకోవడం అంత తేలికైన విషయంగాదు. గాంధిజి ఆస్తికోటిలో నేనొకణ్ణి. గత 15 సంవత్సరాలుగా నేను ఆయన రచనలన్నింటినీ, బహుజాగ్రత్తగా చదువుతూవున్నాను. కాని గాంధీజీవుద్దేశ్యాలేమిటో తెలుసుకోగలిగి తమరిమాత్రం నేను సాహసించి చెప్పలేను."

క్రిప్సురాయబారాలు విఫల మవటానికి గల కారణాలను వివరించినమీదట, జపానుయెడ గాంధిజీ వైఖరి, 1942 వేసంగిలో గాంధిజీ గావించిన ప్రకటనలు, పరిశీలించినమీదట, దౌర్జన్యంయెడ గాంధిజీ వైఖరిలోగాని, కాంగ్రెస్ వైఖరిలోగాని మార్పు కలిగిందని గాంధిజీ అనుచరు లెవ్వరు అనకోలేదని అలెగ్జాండర్ గారు వ్రాసినారు.

దౌర్జన్యమూ, అహింసా అనేదిగాదు అసలువిషయం. 1942 వేసంగిలో ముందు దేశం, తరువాత ప్రపంచం అని అహింసచర్యద్వారా ప్రకటించడం తప్పిదమూ, అపరాధమూ అనేదే అసలు సమస్య అని అంటున్నారు అలెగ్జాండరుగారు. ఈఅభిప్రాయంకలవారికి మంచేకాను వుంది గాని, తాత్కాలికంగా సైనిక ఇబ్బందులు కలిగినప్పటికీ భారతీయుల భావాలు, మిత్రమండలికి అఖండసైతిక విజయాన్ని సమకూర్చు గాంధిజీవాదమున కెవ్వరునూ తృప్తికరమగు సమాధానమును చెప్పలేరు అని అలెగ్జాండరుగారి వాదన.

హృదయ పరివర్తనమువల్లగాక వొత్తిడివల్ల బ్రిటిష్‌వారు ఇండియానుండి పోయి వుంటే మిత్రమండలికి నైతికవిజయం లభించదని రచయిత వక్కాణించుచున్నాడు. "తాను తయారుచేసిన కార్యక్రమం ఇంగ్లండ్‌ను మార్చడానికేగాని, వొత్తిడి తెచ్చుటకు గాదని గాంధిగారు నిస్సందేహంగా చెప్పతారు. అయితే తన చర్యవల్ల బ్రిటిష్ వారిలో కల్గించు అభిప్రాయాలను గాంధిజీ సరిగా వూహించలేదు. గాంధిజీ అనుకున్నదానికి పూర్తిగా వ్యతిరేక ఫలితం కలిగింది. భారత స్వాతంత్ర్యం కోరికయెడ బ్రిటిషువైఖరి మరీ కఠినమైంది" అని అలెగ్జాండర్ గారు వ్రాసినారు.

గాంధిజీపై లండన్ టైమ్స్ ఢిల్లీవిలేఖరి ఆరోపణలు

రాజకీయాందోళన సాగించుటకు కస్తూరిబా స్మారకనిధి అధ్యక్షతను అంగీకరించెనట!

శ్రీ ఎ. వి. ధక్కర్‌గారి తీవ్రఖండన

బొంబాయి, మే 13:

కస్తూరీబాయ్‌గాంధి స్మారకనిధి కార్యదర్శి శ్రీ ఏ. వి. ధక్కరుగారు ఈ క్రింది ప్రకటన గావించు చున్నారు: కస్తూరీబాయ్ స్మారకనిధి విషయమై లండను టైమ్సు పత్రిక న్యూఢిల్లీ విలేఖరి తన పత్రికలో ఒక వ్యాఖ్య ప్రచురించియుండెను. ఈవ్యాఖ్యనుగూర్చి ప్రస్తావించుచు బొంబాయి క్రానికల్ లండను విలేఖరి తన పత్రికకు పంపిన వార్త యిప్పుడే నాగమనమునకు తేబడినది. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమును పునరుద్ధరించు నుద్దేశ్యముతో మహాత్ముడు నిధి ధర్మకర్తల బోర్డు అధ్యక్షత నంగీకరించెనని టైమ్సు పత్రిక న్యూఢిల్లీ విలేఖరి ఆరోపణ గావించుచున్నాడు. మహాత్ముని అభిప్రాయములను బుద్ధిపూర్వకముగా వికృతమొనరించి ప్రకటించిన సందర్భము లెన్నైనికలవు. ఐనను, ఆరోగ్య కారణములకుగాను మహాత్ముడు విడుదలయైన వెంటనే వేయబడిన ఈ దొంగపోటుకు నేనెంత మాత్రమును సంసిద్ధుడనుగా లేకుంటిని.

ఈ సందర్భమున ప్రజల కొక్క విషయముచెప్పిగోరుచున్నాను. స్మారకనిధికై గత మార్చి 9 వ తేదీన ఒక విజ్ఞాపనగా నింపబడియుండెను. విడుదల కాగానే మహాత్ముడు నిధి ధర్మకర్తల బోర్డు అధ్యక్షుడుగా పని చేయగలుగునను ఆశను ఆ విజ్ఞాపనలో సంతకము చేసినవారు వెలిబుచ్చియుండిరి. మహాత్ముడు అధ్యక్షత నంగీకరించెనని మే 10 తేదీన ధర్మకర్తల బోర్డువారు ప్రకటించియుండిరి. కనుక, రెండు నెలల క్రితము, విజ్ఞాపనలో కోరినకోర్కె ననుసరించియే మహాత్ముడు అధ్యక్షత నంగీకరించెనను విషయము లండను టైమ్సు న్యూఢిల్లీ విలేఖరికైతము తెలిసియుండవలెను, ధర్మకర్తలబోర్డు అధ్యక్షుపదవిని స్వీకరించుట మహాత్మునికంత యిష్టముగా లేకుండెను: ధర్మకర్తలకోర్కెను మన్నించి దయతో ఆయన అధ్యక్షుడుగా నుండుట కంగీకరించెనని ఈ సందర్భమున నేను చెప్పదగియున్నది. రెండవది, నిధి వసూలగుటకు గాంధిమహాత్ముడు ప్రత్యేకప్రయత్నము గావింపవలసిన అవసరముగూడ లేదు. వసూల్లు బాగుగా జరుగుచున్నవి. కీ॥ శే॥ కస్తూరీబాయ్‌గాంధి యెడల భారతప్రజలకు నిరతిశయ పూజ్య భావముండుటచే అక్టోబరు 2 తేదీ లోపుగా 75 లక్షల రూపాయలు పూర్తిగా వసూలగునని టైమ్సు విలేఖరి తెలిసికొనదగును.

నిధి వసూలుచేయుచున్న వివిధ కమిటీలు కాంగ్రెస్ శ్రేయమును అభివృద్ధి చేయుటకు సాధనములుగా పనిచేయుచున్నవను ఆరోపణగూడ అనర్హమైనది. బాధ్యతగల విలేఖరి యెవ్వడు యిట్టి ఆరోపణ చేయ దగదు. సర్వజనాదరణ బడసిన ఒక నారీమణి స్మారకచిహ్నమును నెలకొల్పవలెనను పవిత్రోద్దేశ్యముతో చేతులు కలిపిన వివిధ రాజకీయపక్షములవారికందరికి యిదిరోప కారణమగుననుట తథ్యము.

తన రాజకీయాభిప్రాయములను, ఆశయములను ప్రచారముచేయుటకు గాంధిమహాత్ముడెన్నడు అనర్హమగు పద్ధతుల నవలంబింపడు. మహాత్ముని సత్యనిరతి ప్రపంచమందంతటను అంగీకరింపబడుచున్నది. టైమ్సువిలేఖరి తాను పంపిన వార్తయందలి అపభ్రంశములను సత్వరముగా దిద్దుకొని తన పత్రికను చదువు లక్షలాది ప్రజలలో నేర్పడియుండు దురభిప్రాయమును తొలగించునని ఆశించుచున్నాను. అ. ప్రె.

రైల్వేసామగ్రి ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, మే 13:

రైల్వేస్టోర్సు ఆర్డినెన్సు అనుపేరుతో భారతప్రభుత్వంవారు నేడొక కొత్త ఆర్డినెన్సును ప్రకటించారు. ఏవ్యక్తివద్దగాని రైల్వేలకు ఉపయోగింపబడు సామగ్రి కనుపించి, అది ఏదైన రైల్వేకంపెనీలకు సంబంధించినదని తలచుటకు తగుకారణము లున్నవని కోర్టుభావించునెడల సదరు సామగ్రి చట్టబద్ధమగు పద్ధతులలోనే తనకు లభించినదని ఆవ్యక్తి ఋజువుచేసినపక్షమున అయిదువత్సరముల కఠినశిక్షను జరిమానాను గూడ విధింపవచ్చునని ఈఆర్డినెన్సు ప్రకటించుచున్నది.

చాలమందికి సంతసము కలిగించును

గాంధిగారి విడుదల విషయమై హాలిఫాక్సు ప్రభువు ప్రకటన

సాంటేఫ్, న్యూ మెక్సికో, మే 8:

అమెరికా పరిస్థితులను తెలిసికొనుటకు పర్యటించుచున్న హాలిఫాక్సు ప్రభువు ఈ మీదుగా వెళ్ళెను. పత్రికా ప్రతినిధుల సభలో ఆయన ఈక్రింది విధముగా చెప్పెను.

గాంధిగారివిడుదల చాలమందికి సంతసము కలుగజేయునని తలచుచున్నాను 1942 సం॥ ఆగస్టుకును యిప్పటికిని భారతదేశములో పరిస్థితులు చాల మారినవి. అప్పుడు పరిస్థితులులాల ఆందోళన కలిగించుచుండెను. అప్పుడు సమ్మెలను శాసనోల్లంఘనమును ప్రభుత్వమువా రెదుర్కొనవలసియుండిరి. ఇండియాప్రభుత్వమువారు దృఢమైన మనోనిశ్చయముతో చర్యగైకొని ఉద్యమనాయకులను కారాగారబద్ధులనుగా చేయకపోయినయెడల తప్పు వారిపై నుండెడిది. ఇప్పుడు పరిస్థితులు చాల అభివృద్ధియైనవి. గాంధిగా రవలంబించిన విధానము కేవలము నిష్ప్రయోజనమని యిపుడు ప్రజలు గ్రహించుచున్నారు. రాయిటర్.

మహాత్ముని ఆరోగ్యమునకై ప్రార్థనలు

సైనిటాలు, మే 18:

సైనిటాలు పౌరులు గొప్ప సభ గావించి మహాత్మా గాంధి, ఖాన్ అబ్దుల్ గఫూరుఖానుగారల సత్వర ఆరోగ్య ప్రాప్తికై భగవత్ప్రార్థనలు గావించిరి. సభాధ్యక్షుతవహించిన మోహన్ లాల్ షా గారు మహాత్ముని విడుదలకు సంతోషము వెలిబుచ్చిరి. ఇతర కాంగ్రెస్ నాయకులనుగూడ త్వరలో విడుదలచేసెదరనియు, రాజీకుదురుననియు వారు ఆశించిరి.

చరఖాసంఘ కార్యాలయ మార్పు

బొంబాయి, మే 18:

18 నూసములనుండియు బొంబాయిలో నున్న అ. భా, చరఖా సంఘ కేంద్ర కార్యాలయము ఈ నెల 14 తేదీనుండి మ॥ రా॥ యండలి సేవాగ్రామునకు (వార్ధా) మార్చబడుచున్న దని అ. భా. చరఖా సంఘ తాత్కాలిక కార్యదర్శి వ్రాయుచున్నాడు. అ ప్రె.

బర్మాయుద్ధం

1-వ పేజీ తరువాయి

శత్రువుపై అమాంతం పడ్డాం. టెయాంజప్‌లో ముందుకు చొచ్చుకుపోయాం.

ఇంఫాల్ రంగం

కంగ్లా టాంబి తూర్పున శత్రుసేనలతో తలపడ్డాం. శత్రువుకే నష్టమంతా. బిషణ్‌పూర్ రంగంలో మామూలు స్థితి కేమీ మార్పులేదు. పోట్సంబంకోసం యుద్ధం జరుగుతూనే వుంది. పాలెల్ టామూ రోడ్డున ముందు తరావాలని శత్రువు గట్టిగా రావాలనేచూస్తున్నాడు. గాని విఫలుడవుతున్నాడు. మొన్న రాత్రి టెంగోపాల్ వద్ద మనస్థావరాలపైకి తరంగాలు తరంగాలుగ సైన్యాన్ని పుసిగొల్పాడు. విపరీతనష్టాలపాలయ్యాడు.

కొహిమారంగం

కొహిమాపైకి వాయవ్యంనుంచి తొంగిచూసే కొండలపైనుంచి శత్రువునువారావరకు తరిమివేశాం. దారిలో అక్కడక్కడ శత్రుస్థిరంగులు మనపైకి గుండ్లవర్షం కురిపించు సాగినయి. కాని రాత్రిగూడా శత్రు సంహార కార్యక్రమం ఆపలేదు. వాడు మనమీదకు తిరుగుదాడి చెయ్యలేదు. మనవైపునకు లిద్దరువెళ్లి చిక్కిపోయిన రెండు శత్రుజండాలను ధైర్యంగా పట్టుకువచ్చి వారి అధికారిచేత 'సెహబాస్' అనిపించుకున్నారు! అని 13-వ తేదీ ఆగ్నేయ ఆసియా కమాండ్-ప్రకటన చెబుతోంది.

"విప్లవం ఏమీ వచ్చిపడలేదు"

"ఇండియారంగాన" అనే శీర్షికక్రింద న్యూయార్క్ టైమ్సు ఇట్లా వ్రాస్తోంది: శత్రువు రాజకీయరంగంలో బోర్లపడితే యుద్ధరంగంలో వెల్లకిలబడ్డాడు. మణిపూరులోకి వాడొచ్చాడనటంతోనే ఇండియాలో ఏమీ పెద్ద! ప్లవం వచ్చిపడలేదు. రాజకీయంగా వాడి ఆశలన్నీ అడుగంటిపోయినయి. వెనకనుంచి ముంచుకుంచి ఆడవుల్లో తన్నులుతింటూ కూర్చున్నాడు.

గుజరాతీలో శ్రీమతి కస్తూరిబా జీవితకథ

రచనలో మహాత్ముని సహాయం

బొంబాయి, మే 13:

శ్రీమతి కస్తూరిబాయిగాంధి జీవితచరిత్రను గుజరాతీభాషలో గ్రంథరూపంలో ప్రచురించాలనే ఉద్దేశం ఏర్పడింది. మహాత్ముని అనుచరుడైన హరిభాయ్ పారిఖ్ గారికు మాత్రై, శ్రీమతి వసలీలా పారిఖ్ కన్య ఈ రచనకు పూనుకుంటుందని యునైటెడ్ ప్రెస్ వార్త. ఈమె గాంధిజీ, ఈ సాయంత్రం కలుసుకున్నదనీ, గాంధిజీ ఈ గ్రంథరచనలో ఈమెకు సహాయపడతానన్నాడనీ కూడా తెలుస్తున్నది. గాంధిగ్రామంలో శ్రీమతి వసలీలకు కావలసిన సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నవజీవన్ కార్యాలయం (అహమ్మదాబాదు) వారు ఈ గ్రంథాన్ని ప్రచురిస్తారు.

జిన్నాకు గాంధిజీ లేఖ

'అదేదో కథ'

ప్యారీలాల్

బొంబాయి, మే 13

1942 ఆగస్టులో, స్వయం నిర్ణయ సూత్రాన్ని అంగీకరించి, ముస్లింలీగ్‌తో రాజీపడడానికి ఉత్సగిస్తున్నట్లు గాంధీజీ తేభ ఇచ్చి ఒకమిత్రుని జిన్నావద్దకు పంపినట్లు ఒకవార్తా సంస్థద్వారా వెల్వడిన సంగతిని గురించి యునైటెడ్ ప్రెస్ విలేఖరి ప్రశ్నించగా, అదేదో పత్రికలకోసం అల్లినకథలే వుంటుంది. దానికేమీ ఆధారంలేదు. 21 మాసాలక్రితం జరిగిన దానిని నేనిపుడు బాగాస్మరణకు తెచ్చుకోలేను. కాని, జిన్నా, గాంధీజీలకు ఉభయులకు మిత్రుడైన ఒకపెద్దమనిషి దర్శనార్థం రాగా, ఆయనతో గాంధీజీ హిందూముస్లిం సమస్యపై తన అభిప్రాయాలను తెలియజేశాడు. ఆయన వెళ్లి జిన్నాతో చెప్పివుండవచ్చును. జిన్నాకు మహాత్ముడు ఉత్తరం వ్రాసింపలేదు.

గాంధిజీవద్దకు బూలాభాయిగారు వచ్చారు

బొంబాయి, మే 13:

లేఖలు వ్రాసినగాని, చూడడానికి వచ్చిగాని అస్వస్థతగా వున్న మహాత్మునిన్ని ఎవరూ బాధపెట్ట వద్దని శ్రీమతి సరోజినీదేవి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నది.

టాగూరు వ్రాసిన ఒకగేయాన్ని చదువగా గాంధిజీ ఈసాయంత్రం దాదాపు అరగంటసేపు విన్నాడు. టాగూరు సొసైటీ సభ్యులే ఈ గేయాన్ని పాడారు. సోఫియా వాడియా సతి నేడు మహాత్మునివద్దనే వున్నది. బూలాభాయి దేశాయిగారు, నాగినుదాసు మాస్టరుగారు ఈ రోజు గాంధిగ్రామానికి వచ్చారు.

క్రొత్త స్పెషల్ ట్రెస్ అడ్వయిజరు

చెన్నపురి, మే 13:

కీ॥ శే॥ రామస్వామిశాస్త్రిగారి స్థానే శ్రీ వి. పి. ఎచ్చునిమీనన్ గారు స్పెషల్ ట్రెస్ అడ్వయిజరుగ యాక్టు చేస్తారు.

ధాన్యంధరల హెచ్చింపు

గుంటూరుజిల్లా కలెక్టరుగారి ఉత్తరువు

చీరాల, మే 12:

గుంటూరుజిల్లా కలెక్టరుగారు లోగా వడ్లకు బియ్యమునకు గుంటూరుజిల్లాలో నిర్ణయించిన గరిష్టధరలను తిరిగి పెంచుచూ ఉత్తరువులు గావించిరి. సదరు ఉత్తరువులు స్థానికాధికారులు యిక్కడ నేడు బహిరంగముచేసిరి. హెచ్చింపబడిన ధరల వివరం. 166 పౌ॥ బస్తా 1 కి మేలురకం ధాన్యం ఢిల్లీఖోగాలు, అకుసన్నాలు, కిచిడీసంబర్లు, బంగారుతీగెలు రు 11-15-9 రెండవరకం ధాన్యం కసుమ కొనామణి, అక్కర్లు, రామసాగరాలు రు. 11-9-7 మేలురకం బియ్యం మిల్లులలో మణు

కృష్ణాలో ధాన్యాలధర నిర్ణయం

కలెక్టరు వుత్తర్వుపై వర్తక ప్రముఖుని అభిప్రాయం

బెజవాడ, మే 11:

బెజవాడలో వడ్లుబియ్యంకు జిల్లాకలెక్టరుగారు నిర్ణయించిన రేటుమీద బెజవాడలోని వర్తకప్రముఖులగు రావుబహద్దూరు ఆలపాటి కుటుంబరావుగారు ఈ క్రింది ప్రకటన చేయుచున్నారు.

బెజవాడలోని వర్తకులు వడ్లు 166 పౌనుల బస్తా 11-12-0 లు. సన్నాలు 12-12-0 వరకు ధర పెట్టి కొనియున్నారు. ఇప్పుడు కలెక్టరుగారు ధాన్యంకు బస్తాకు 10-4-0 లున్నూ, సన్నధాన్యమునకు రు 10-6-0 లున్నూ నిర్ణయించుచూ బియ్యమునకు మణుగు 1 కి రు 8-1-3 చొప్పున అయిన 24-3-9 లున్నూ, సన్నాలు, 24-15-9 లు నిర్ణయించబడినది. ఇటుల ఈ రేట్లు నిర్ణయించినందువల్ల వర్తకులు చాలా నష్టపడిపోవుచుండిరి. అందువల్ల వర్తకులు సరుకులేక వర్తకం నిలిపివేయవలసివచ్చినందున ఫ్యాక్టరీలు పనిచేయక మిల్లులు నష్టపడుట బియ్యం లేక ప్రజలు అవస్థలు పడవలసివచ్చుచున్నది. ప్రభుత్వమువారు రేటు నిర్ణయించునప్పుడు ఈ రేటు నిర్ణయించుచున్నామనియు, పలానాతేదీనుండి ఈ రేటు అమలులోకి వచ్చుననియు ప్రకటించి కొంతటయినను ఇచ్చినయెడల వర్తకులు హెచ్చుమొత్తములు పెట్టుకొనకుండా తగినరేటులోనే కొని రైతువర్తకుడు నష్టపడకుండాయుండేవారు. ఇప్పుడు రైతులు ధరతగ్గినందున మార్కెట్టుకు సరకు తేకుండా వుండుట కూడా అలజడికి కారణమయియున్నది. ఇప్పుడు దేశమందు జరుగుచున్న గ్రోమోరుఫుడ్ ప్రాపగాండాకు కూడా ఇది ఒక దెబ్బ. రైతులు హెచ్చుధర వున్నయెడల ఎక్కువ ఎరువులకి ఖర్చుపెట్టి ఎక్కువ పంట పండించుటకు ప్రయత్నించెదరు గనుక ప్రభుత్వమువారు ఈ విషయములు అన్ని పునరాలోచించి ధాన్యంకు బియ్యంకు రేటు హెచ్చించిన అన్ని విషయములు చక్కబడునటకు సందియములేదు. ఈ మధ్యను కట్టెపుల్లలకు తక్కువరేటు నిర్ణయించగానే మార్కెటులో పుల్లకనుపడలేదు. ప్రజలు చాలా అవస్థలుపడిరి. తిరిగి రేటుపెంచుటతోనే అన్ని కర్రల ఆడితీలు యథాప్రకారంగా అందరికి కట్టెపుల్లసప్లయి చేయుచున్నవి. గనుక ప్రభుత్వము ప్రజలు ఈ విషయమై తనశ్రద్ధవహించినఅన్నియుచక్కబడును.

అఖండ మేధావి

ఆడిగోపుల కోదండరామయ్యగారు నెల్లూరుజిల్లా మైపాడు గ్రామం పద్మసాలెకులు. వీరు గడచిన సంవత్సరం ఇంజినీరింగు కాలేజీపరీక్షలో కృతార్థులయిరి. నెల్లూరు రాజాగారి కాలేజీలో చదువుకొనుచూ అతి బీదవాడైనందున ఇంటికి జిల్లా వారములు దినుచూ కూడ ఆంధ్రా యూనివర్శిటీలో మూడవవాడుగ వచ్చెను. ఇంజినీరింగుకాలేజీలో చేరి తనతోటి ముస్లిం విద్యార్థి కొరకిక్ ట్యూషన్ చెప్పుచూ 88, 70, 100, 500 మార్కులు (మూడవ సంవత్సరం యంట్రికల్ మెకానికల్‌వారు చీటిపోగా) తన వెనుకటివాని కంటె అధనముగ ప్రతి సంవత్సరము సంపాదించి ప్రథమస్థానము సంపాదించుటయేగాక ఇంజినీరింగు కాలేజీ పుట్టిన తర్వాత పూర్వము రికార్డు బ్రేక్ చేసిన ఆంధ్రుని కంటె అధనముగ సుమారు 184 మార్కులు పొందిగ్రోత్తరికార్డునుస్థాపించెను. ఇంజినీరింగు కాలేజీ పుట్టినతర్వాత వీరికొచ్చినన్ని మార్కులయెవరికినిరాలేదు. రు. 150-0-0 ల జీతముతో గవర్నమెంటువారు ఉద్యోగము ఇచ్చియున్నారు. పరీక్ష అనునప్పటికి 20 సంవత్సరముల వయస్సు పూర్తి కానందున పెద్ద ఉద్యోగముల పోటీ పరీక్షకు కూర్చొనుటకు వీలుకలుగలేదు. ఆంధ్రుడొకడు ఈవిధముగ ఉత్తీర్ణుడగుట చాలా సంతోషము. (ఓ. వి.)

బిలానపూరు ఆంధ్రసమాజం

మే 9: పై సమాజపు ఆధ్వర్యమున, నిన్న సాయంత్రం 7 గంటలకు స్థానిక బి. యస్. రయి ల్వేయిండియన్ యిన్‌స్టిట్యూటుహాలునందు శ్రీ ఎ. ఆర్. స్వామి, హెడ్ ప్రెయిన్ కంట్రోలరుగారి యధ్యక్షతన, శ్రీ యల్. యస్. గంటి, బి.యే. గారు నాయన్‌పూరు బదిలీఅయిన సందర్భమున, వీడ్కోలు సన్మానము జరుగబడెను.

జేబుదొంగలు

నిడదవోలు, మే 12: సుమారు 2,3 నెలలనుండి నిడదవోలు రైల్వేస్టేషనులో టికెట్లు కొనుక్కొనే సందర్భములో ప్రయాణికుల జేబులనుండి ఎవరో కొందరు మనిషిపర్సులు మొదలైనవి చాలాచిత్రముగా దొంగిలించుచున్నారు. ఈమధ్య చాల మంది ప్రయాణికుల టికెట్లకోసం కూడా పర్సులు దొంగిలింపబడెను. ఈ జేబుదొంగలను పట్టుకొనుట చాల దుర్లభముగా నున్నది. (స్వ వి)

దారుణమైన హత్య

పాలకొల్లులో ఒక యువకుని విషాదాంతం

పాలకొల్లు, మే 12:

కొమ్ముచిక్కాల నివాసి దాదాపు 19 సంవత్సరముల ప్రాయముగల నాగరాజు జగన్నాథరాజు అను యువకుడు పాలకొల్లులోని శ్రీ శ్రీరామరామలింగేశ్వర స్వామివారి ఆలయములో జరుగనున్న ఒక వివాహమునకు హాజరగుటకు వచ్చిన సందర్భమున నిన్నరాత్రి సుమారు గం 3 (తెల్లవారుజామున) ల వేళ పెద్దగోపురము ఎదురరోడ్డుమీద పుండుగా హంతకు డెవడో నెత్తిమీద గాయపరచి పారిపోయినట్లున్నూ, వెంటనే స్థానిక గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకు వెళ్లుపరికే మనిషి స్మారకము తప్పివున్నట్లున్నూ, తెల్లవారుజామున దాదాపు గం 5-30 ల వేళ చనిపోయినట్లున్నూ, అనంతరము శవపరీక్ష జరుపబడినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

ధనుర్వాయువువల్ల 9 మరణించుట

కడప, మే12: మలేరియా జ్వరము నకై ఈ జిల్లాలోని వేంపల్లె గ్రామములో చికిత్స పొందుచుండిన 12 మంది రోగుల పైకి తొమ్మిది మందికి ధనుర్వాయువు కనిపించి తొమ్మిది మంది మరణించిరి. ఏ కారణముల్ల అంత మందికి ఒక మారు ధనుర్వాయువు కనిపించినదో ఆ కారణము ఇంకను తేల్చలేదు ఈ విషయమై వేంపల్లె గ్రామములో గొప్ప అలజడిగానున్నది.

బస్సుచార్జీల నిర్ణయం

ఇటీవల జరిగిన జిల్లా రోడ్డు ట్రాఫిక్ బోర్డు సమావేశములో అధ్యక్షతవహించిన జిల్లా కలెక్టరుగారైన శ్రీ యస్. కే. చెట్టూర్, ఐ. సి. యస్. గారు ఈ జిల్లాలో అన్ని రోడ్లకును మోటారు బస్సుల ఛార్జీలు హర్షించేసి, సాధారణమైన రోడ్డిలో ఒక్క ప్రయాణికునకు ఒక్క మైలుకు 6 పైసాల వంతునను, ఘాటురోడ్డుకు ఒక్క మైలుకు 9 పైసాల వంతును రేట్లను నిర్ణయించియున్నారు. ఈ నిర్ణయింపబడిన రేట్లకన్న ఎక్కువ రేట్లు ఛార్జీచేసిన ఎడల అట్టి బస్సువారిపై కఠినచర్య తీసుకొనబడునని జిల్లా కలెక్టరుగారు తెలిపిరి.

డిటిన్యూలు

సంధ్యాల, మే 11:

సంధ్యాలపట్టణ కాంగ్రెసుసంఘాధ్యక్షులును, మద్రాసుశాసనసభాసభ్యులును నగు శ్రీయుత జి. వెంకటరెడ్డిగారి పోలీసు కొలము యింకొకసెల పొడిగింపబడెను.

పెరోలుపైని విడుదలచేయబడియుండిన కర్నూలుజిల్లాబోర్డు మాజీ అధ్యక్షులగు శ్రీయుత బి. వి. సుబ్బారెడ్డిగారియు, సంధ్యాలపురపాలకసంఘ మాజీ అధ్యక్షులగు శ్రీయుత దేశాయి కప్పరావుగారి యొక్క పెరోలుకొలము అయిపోయినందున వారు తంజావూరు డిటిన్యూకాంపు తిరిగివెళ్లిరి.

అగ్నిప్రమాదం

సంధ్యాల, మే 11:

బుడి ఆత్మకూరుగ్రామమున ఆగ్రామ మునసబుగారి దినదిన అయిదు గడ్డివాములు నిప్పంటుకొని నిన్నటిరాత్రి కాలిపోయెను అగ్నిప్రమాదమునకు కారణము దెలియదు. నష్టము దాదాపు రు 1,000/- వుండునని అంచనా వేయబడుచున్నది.

సంధ్యాల

మే 10: ఇచట పేటమునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ బాలికల పాఠశాల దినోత్సవము జయప్రదముగా జరుపబడెను. శ్రీమతి ఎలుకూరు సుబ్బరత్నమ్మగారు విద్యార్థినులకు బహుమతులను పంచిరి. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఐ. దేవకీఖానిగారి వందన సమర్పణతో ఆ సమావేశము ముగిసెను.

స్థానిక హిందీ ప్రేమీమండలివారిచే నేర్పరచబడిన హిందీ వేసంగి పాఠశాల ప్రారంభోత్సవము డాక్టరు కైప సుబ్రహ్మణ్యశర్మగారు జరిపిరి. పలువురు విద్యార్థులు, విద్యార్థినులు హాజరై హిందీ నభ్యసించుచున్నారు. శ్రీయుత పి. కేశవరావుగారు హిందీతరగతుల నిర్వహించుచున్నారు.

జిల్లా ఆంధ్రమహాసభ

కర్నూలుజిల్లా ఆంధ్రమహాసభ నిర్మాణమునకు సంబంధించి, ఆంధ్రమహాసభ ప్రధానకార్యదర్శియగు శ్రీయుత గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు యీనెల 19,20 తేదీలందు కర్నూలు కేగెదరనున్నారని తెలియనగుచున్నది.

శ్రీ ఆంధ్రరత్నజయంతి

బాపట్ల, మే 29: ఈయేడు శ్రీఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి 56 వ జయంతి (జ్యేష్ఠ శు 4 లు) డ26-5-44 శుక్రవారము రోజున జరుగవలసియున్నందున ఆనాడు ఆంధ్రమహాజనులు యథాపూర్వముగా ఉత్సవములు జరిపించెదరు గాక.

గుమ్మిడిదల వెంకటసుబ్బారావు,
అధ్యక్షులు, శ్రీమదాంధ్రవిద్యాపీఠగోష్ఠి.

హరిజన సభలు

విద్యార్థుల మొర
సేవకుల ఉత్సాహము

బళ్లారి, మే 12:

బళ్లారిజిల్లా హరిజనవిద్యార్థి మహాసభ, హరిజనసేవకుల మహాసభ నిన్న స్థానిక పురపాలకోన్నత పాఠశాల ఆవరణలో జరిగెను.

విద్యార్థిసభకు యల్. భీమప్పగారధ్యక్షతవహించిరి. ఓబయ్య, కేశన్న, కూర్మయ్య, ఎం. యల్. ఏ గార్లు ఉపన్యసించిరి. విద్యార్థులు రాజకీయములలో చొరక సాంఘికసేవ చేయవలెనని కూర్మయ్యగారు ప్రబోధించిరి. నిర్బంధవిద్యకావలెననియు, ప్రతితాలూకాలో ఒక వసతిగృహముండవలెననియు, హాస్టలుకు 5 మైళ్లలోపు ఉన్నవారినికూడ హాస్టళ్లలో చేర్చుకొనవలెననియు, లేబరుడిపార్టుమెంటువారు రూ. 8 లక్షలను విద్యకై వినియోగింపవలెననియు, ఆంధ్రులకుకూడ అరవలతో సమానముగా స్కాలరుషిప్పులు నొసంగవలెననియు, తీర్మానములు కావింపబడెను.

సేవకుల మహాసభకు బళ్లారివకీలు డి వేణుగోపాలాచారిగారు అధ్యక్షతవహించుచు, రాబి రాఘవాచారిగారును, వారి తల్లిగారును హరిజనసేవచేసినవారిలో ప్రధానులని స్తుతించిరి. హరిజనసేవను ఒక పిచ్చిగా పెట్టుకొనవలెననియు, కార్యరూపమైన సేవచేయవలెననియు, ఆర్థికస్థితి ముందు బాగుపడవలెననియు ఉద్బోధించిరి.

యస్. రాజగోపాలచెట్టిగారు హిందువులలో సంఘీభావ మేర్పడవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పుచూ, ముస్లిములకు కావలసిన పరదేశములలో కూడ వారిజాతివారున్నారుకాని, హైందవులకు భారతదేశమొక్కటే మాతృదేశమని జ్ఞాపకముంచుకొనవలెననిరి.

వై. యస్. హనుమంతరావుగారు హరిజనవాడలలో చేయవలసిన పని చాలకలదని రి.

టి: బి. కేశవరావుగారు హరిజనసేవక సంఘమువారి నివేదికను ప్రదర్శించిరి.

డి. యల్. గంగాధరచెట్టిగారు హరిజనులలో నున్న మాల, మాదిగ భేదములు మంరుపోవలెననిరి.

వేమూరి కూర్మయ్య, ఎం. ఎల్. ఏ., గారు కీ॥ శే. దేశోద్ధారక నాగేశ్వరరావుగారు కావించిన సేవను కొనియాడిరి.

మణ్ముగంగారు పూనా ఒడంబడిక పిమ్మట హరిజనులపై సవర్ణులు కావించిన దురంతముల చేకరువుపెట్టిరి.

వెంకయ్యగారు ఏలూరు పట్టెలలో హరిజనులపై జరిగిన అత్యాచారములను వర్ణించిరి.

యస్. రాజగోపాలచెట్టిగారు నిన్న సాయంకాలము హరిజన నాయకులకు తేనీటి విందును కావించిరి.

కీ॥ శే॥ కొలచిన సుబ్బరాయ శాస్త్రిగారు

నూజివీడు, మే 12:

చిరకాలము టేలిఫోను సంస్థానములో వుద్యోగము నిర్వహించిన, ఈగ్రామ ప్రముఖులలో నొకరైన శ్రీ కొలచిన సుబ్బరాయశాస్త్రిగారు కొంత కాలముగ అస్వస్థులయియుండి నిన్న స్వర్గీయులైరి. వీరికి ఆర్గురు పుత్రులును, ఇద్దరు కుమార్తెలును పలువురు బంధుమిత్రులును కలరు. (ఒ. వి.)

ఆడిట్, అకౌంట్సుపరీక్ష

న్యూఢిల్లీ, మే 12:

1943 సం॥పు ఇండియన్ ఆడిట్, అకౌంట్సుసర్వీసుల పరీక్షలో ఉత్తీర్ణులైన మొదటి 50 మందిలో ఈక్రిందివారు కలరు:—కే. శ్రీనివాసాచార్లు; ఎమ్. కే. వెంకటాచలం; వి. సత్యమూర్తి; కే రామారావు వి.ఎస్. దేశికాచారిగారలు. అ ప్రె.

కరాచీ, మే 12:

నేడు, సివిల్‌కోర్టు ఆవరణలో ఒక కక్షిదారుడు కేశవదాసు అను భాయూరు జమీందారు నొకని కాల్చి గాయపరచెనని షికార్‌పూరునుంచి వార్తవచ్చినది. ఆ కక్షిదారుడు రెండుసుండుపేల్చి వెంటనే కాలికిబుద్ధిచెప్పెను. పోలీసులాతని వెంటనంటిరి. కాని యింతవరకు అతడు కనిపించలేదు. గాయపడినవానిని సివిల్ ఆసుపత్రికి చేర్చిరి. అ ప్రె.

కలకత్తా, మే 12:

బెంగాలు ఎసెంబ్లీవారు నేడు అడ్వొకేట్ల దుస్తులకు సంబంధించిన బిల్లు నామోదించిరి. న్యాయస్థానములలో వాదించు అడ్వొకేట్లందరికి ఒకేవిధమైన దుస్తులను నిర్ణయించుటకు ఈ బిల్లు కలకత్తా హైకోర్టువారికి అధికార మొసంగుచున్నది (అ. ప్రె.)

కరాచీ రేవునందు కొన్ని రోజులుగ జరుగుచున్న కార్మికుల సమ్మె 13 వ తేదీ ఉదయం ముగిసినది. కార్మికులు సూచించిన వివాదాంశముల విచారించుటకు భారతప్రభుత్వమువారు మధ్యవర్తి పరిష్కారమునకు పెట్టెదమని ఇటీవల ప్రకటించియుండిరి.

ఇరువుల పాడు హత్యకేసు

నంద్యాల మేజస్ట్రేటు ఎదుట విచారణ

నంద్యాల, మే 11:

యీర్నపాడు హత్యకేసు (వివరములు యింతకుముందే ఆంధ్రపత్రికయందు ప్రకటింప బడినవి:) ప్రారంభ విచారణ స్థానిక స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు యగు శ్రీయం. మక్కీ సాహెబుగారి యెదుట ప్రారంభమై, ప్రాసిక్యూషను తరపున ఒకసాక్షి మంగళవారం రోజున విచారింపబడెను. యీర్నపాడు గ్రామ ప్రముఖులగు శ్రీయుత పిట్టా సుబ్బారెడ్డిగారితో జేరి యింతవరకు ఏడుగురు పైహత్యకేసుకు సంబంధించి అరెస్టుజేయబడిరి.

కురిచేడు ఆర్యవైశ్య మహాసభలు

కురిచేడు, మే 11:

అఖిలభారత ఆర్యవైశ్య యువజన మహాసభాధ్యక్షులు శ్రీనేరెళ్ల సాంబశివయ్య గుప్తగారి ట్లు వ్రాయుచున్నారు: 10 అఖిలభారత ఆర్యవైశ్య యువజన మహాసభ కురిచేడు గ్రామములో జరుపుటకు ఆహ్వానసంఘ మేర్పడి పనులతి చురుకుగా జరుపబడుచున్నవి. యువజన మహాసభ కేంద్రసంఘమువారు అధ్యక్షులుగా శ్రీ కొల్లా కాశీ విశ్వనాథంగుప్తగారిని, ప్రారంభకులుగా శ్రీ అల్లాడి వీరయ్యగుప్తగారిని ఎన్నుకొనియున్నారు. ఈ సభతోపాటు, 5 వ కవిపండితపరిషత్, 14 వ మహిళామహాసభ, నెల్లూరు మండల ప్రథమార్య వైశ్య మహాసభలు ఈ నెల 24, 25 తేదీలలో జరుపుటకు నిర్ణయం జరిగినది. గాన జిల్లా వైశ్య సోదరులెల్లరు తమ ద్రవ్యసహాయము నొసంగుచు సభలు జయప్రదముగ జరుగునటులతోడ్పడ ప్రార్థించుచున్నాను.

అఖిలభారత ఆర్యవైశ్యయువజన మహాసభ

కురిచేడు, మే 10:

అఖిలభారత ఆర్యవైశ్య యువజన మహాసభ కేంద్రసంఘ కార్యదర్శి శ్రీతిపురమల్లు లక్ష్మయ్య గుప్తగారు కురిచేడు మకానుండి యిట్లు వ్రాయుచున్నారు.

10 వ అఖిలభారత ఆర్యవైశ్య యువజనమహాసభ కాళహస్తివారు జరుపజాలమని వ్రాయుటచేతను, కురిచేడువారు ఆహ్వానింపగ అంగీకరించి అధ్యక్షు, ప్రారంభకులు యెన్నికలు జరిపించడమయినది.

సభ యీనెల 24, 25 తేదీలలో జరుపుటకు నిర్ణయమయినది పనులు చురుకుగా జరుగుచున్నవి.

కొన్ని ప్రాంతములనుంచి మాత్రము డెలిగేట్లు యెన్నుకొని తెలిపియుండిరి. కోటాలు పూర్తిగా రాలేదు. గాన వివిధ ప్రాంతములలో యేర్పడియున్న ప్రాథమిక సంఘాలవారు, జిల్లా సంఘాలవారు తీవ్రముగా కృషియొనర్చి త్వరితముగా డెలిగేట్లు యెన్నుకొని కేంద్రసంఘ ఆఫీసుకు తెలుపగోరుచున్నాను.

సభకు యువకసోదరులు తండోపతండములుగా విచ్చేసి యువజనోద్యమమునకు దోహదమివ్వ ప్రార్థన.

ఆర్యవైశ్య మహాసభకు విరాళాలు

నంద్యాల, మే 12:

ఆర్యవైశ్య మహాసభాధ్యక్షుడు రాజా పెద్దకుబ్బరాయుడుచెట్టిగారు మహాసభకు విరాళాలు ఇచ్చిన ఈ కింది ప్రముఖులకు తమ కృతజ్ఞత తెలుపుచున్నారు. రావు బహదూరు జూటూరు రామయ్యశ్రేష్ఠిగారు (కర్నూలు మునిసిపల్ చైర్మన్), రు 106 లు, అనంత వెంకయ్యచెట్టిగారు రు 50 లు, లింగం వెంకట్రామయ్యగారు రు 40 లు కుమార్లు, కుమార్తెల వివాహాల సందర్భంలో ఇచ్చారు. ఆర్యవైశ్యమహాసభ కురిచేడులో జరగరాదు. (ఒ వి.)

నంద్యాల, మే 11:

నంద్యాల పురపాలక సంఘాధ్యక్షులగు శ్రీయుత యెలిశెట్టి కొండయ్యశ్రేష్ఠిగారి పుత్రిక చి॥ నాగరత్నమ్మను, కొట్టూరు గ్రామవాసియగు శ్రీ ఆర్. బసవరాజుగారి కిచ్చి గత శుక్రవారమురోజున యిచట వివాహము జరిగెను. పురప్రముఖులు పలువురు వివాహమునకు హాజరై వధూవరుల నాశీర్వదించిరి.

శిరువెళ్ల తాలూకా గోవిందపల్లి గ్రామప్రముఖులు శ్రీయుత యింమారి యెరికెల రెడ్డిగారి బావమరది యగు శ్రీయుత పంజగల ఈశ్వరరెడ్డిగారికిని, ఆగ్రామమునకు జెందిన చి॥ పెద్దనాగమ్మకును గత శుక్రవారము రోజున వివాహము జరిగెను. ఆ వివాహ సందర్భమున నంద్యాలవాసి యగు శ్రీమతి లింగాసానిగారు పాటకచ్చేరిని ప్రశంసనీయముగా గానించిరి.

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,
రాజమండ్రి.

పిఠాపురం యువరాజాగారి బంగారాకు ఆనకొనియున్న త్రింకసరోడుమీద 1944 జూన్ 9 మొదలు అభుంపగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు దివ్యమైన తరుణము. స్టాల్సుకు వెంటనే బుకింగు చేసికొనుడు. వివరములకు:—

ఎన్. నూరుద్దీన్,
మేనేజింగ్ ప్రొప్రయిటరు,
నేషనల్ ఇండస్ట్రియల్ యెక్జిబిషన్, రాజమండ్రి.

బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు
జమ్మివారి 'లివర్‌క్యూర్'
నోటీసు

మా ప్రతినిధి దిగువ తెలిపిన స్థలములలో ఆయా తేదీలయందు పర్యటన మొనర్చెదరు. కాబట్టి బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ జబ్బుల గురించి యావన్మంది వారితో సంప్రదించవచ్చును.

సంప్రదించు వేళ: ఉ॥ 9 గం॥ నుండి 11-30 గం॥ వరకు
సా॥ 3-30 గం॥లనుండి 6 గం॥లవరకు

స్థలము.	తేదీ.	అడ్రెసు.
నంద్యాల	20-5-44	రాజా పెద్ద సుబ్బరాయుడుచెట్టిగారు
కర్నూలు	22, 23-5-44	సి. కే. నాగనాథంగారు, కెమిస్టు
ఆదోని	25-5-44	టి. రాఘవయ్యశెట్టిగారు, జనరల్ మర్చంటు
బళ్లారి	27, 28-5-44	మెసర్సు మెడికల్ ఎంపోరియం
అనంతపురం	30, 31-5-44	మెసర్సు బి. సి. ఆదినారాయణచెట్టి అండ్ సన్సు

మరియు కడప, తిరుపతి, గూడూరు, నెల్లూరులందు గూడ పర్యటన మొనర్చెదరు.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,
మదరాసు : : కుంభకోణం,

దోమ తెరలు! దోమ తెరలు!!

నెం.	పొడవు.	వెడల్పు.	ఎత్తు.	ఖరీదు. రు.	అ.	పై.
1	78"	42"	42"	5	12	0
2	78"	42"	52"	6	8	0
3	84"	52"	52"	7	8	0

నోటు;—వి. పి. చార్జీలు వేరు. ఆర్డరులు ఇంగ్లీషులో వ్రాయాలి. ఏజంట్లుగా పనిచేయగోరువారు దరఖాస్తులు పంపుకొనుడు. సైజు, ఖర్చు వివరంగా తెలుపవలెను.

M. RAMALINGAM CHETTY,
Leigh Bazar, Shevapet, SALEM. (S. I.)



బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింథెటిక్ యెమెరీ
"అలిరాక్సు" నరిమైన యెమెరీ

తయారుచేయువారు:—E K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విశేషములనుండి దినమతి చేయుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కానున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యీయిమేరీస్ యెమెరీకన్నను మిక్కిలి సులభమైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. నవరు డిపార్టుమెంటులును, ఇండియన్ రైల్వేలకును పైమానికాలభారతీకి సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, : : MADRAS.

వేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెలుపువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపువెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

ప్రసిద్ధమైన హీరా టానిక్

వ్యర్థమైపోవు మీ ప్రాయమును బలమును పెరుగుటకు ఈ ఔషధం అమూల్యమైనమూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది

దీని సేవనచేత అతి శీఘ్రముగ నరముల దౌర్బల్యము గుణమగును. అట్లు ఒక్కవారములోగ అభివృద్ధి తెలియక యుండిన యెడల ఔషధమును వాపస్ చేసి పూర్తి డబ్బు తీసికొనవచ్చును.

మూత్రములో చక్కెర యుండుట, పురుషత్వహీనత, వీర్యహీనత, స్వప్నస్కలనము మరియు అనేకవిధములైన మూత్రరోగములకు సంబంధమైనరోగములు, ఆయాసము, అకలిలేక యుండుట, కడుపునొప్పి, మలబంధము, ఇన్‌ఫ్లుయెంజ, మరియు ఋతుసంబంధమైన తక్లీఫు, ఇదియూ గాక మూత్రము సరిగా పోకయుండుట, గుట్టుదోషము, సరియైన కాలములలో గాక యుండుట, నడుమునొప్పి, బహిష్టు హెచ్చుతక్కువగుట, మరియు గుట్టు సంబంధమైన ఇతర కాయిలా, ప్రసవకాలములలో తొందరలు, వీటికి ఈ ఔషధముతో పూర్తి గుణము కనుపించును.

మలేరియా జ్వరము, న్యుమోనియా, టైఫాయిడ్ మరియు పేహజాద్యములలో వచ్చు నరముల బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.

ఏమియు రోగము లేక యుండెడి వారలకు సహితము ఈ ఔషధము ఒక్కొక్క సెల విడిచి సేవించినచో వీర్యము వృద్ధిజెందును.

40 మాత్రలు "హీరాటానిక్" సీసా 1-కి రు. 3-4-0

పోస్టుఖర్చు రు 0-10-0 (రూడు బిల్లు ఒకేసారి ఆర్డరుచేసినచో పోస్టేజి లేదు.)

గంభీర్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్స్,
బెంగుళూరు సిటి.

ఆంగ్ల బాల బాలిక లందరికి విద్య

కామన్సు సభ వారు బిల్లు నామోదించిరి

లండను, మే 12:

ఆంగ్లవిద్యా విధానమును సంస్కరించు బిల్లుయొక్క మూడవ పాఠము నేడు కామన్సుసభలో వోటులేకుండా నామోదింపబడెను పదునాలుండ్లవరకు ఆంగ్ల బాల బాలికలందరు ప్రాథమిక మాధ్యమిక విద్య నేర్చుకొనుటకును, ఆటుతరువాత 18 ఏండ్లవరకు దినమునకు కొన్నిగంటలు విద్య నేర్చుకొనుటకును ఈ బిల్లు అవకాశ మొసంగు చున్నది. రాయిటర్.

ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బలహీనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 బా॥ రు. 2/8

సుఖాకస్తూరివటి:- అజీర్తము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:- సమస్త మే హ వ్యాధులకు 60 మా॥ రు. 4

స్త్రీసుధ:- స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 3

భృంగామలకతైలం:- సమస్తశిరోవ్యాధులకు 4 బా॥ రు. 1

మాదీఫలరసాయనం:- సమస్త పైత్యవ్యాధులకు 4 బా॥ రు. 1

పై మందులు అందరికిని విరివిగా నమ్మదగియుండునట్లు మా వద్ద దొంతకు 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు రాజమండ్రి (M. S. M. Ry.)

రాత్రులందు అవేదన?

ప్రతిరోజు రాత్రులు నిద్రపట్టక అవస్థపడుచుంటారా? కడుపువ్యాధులు తరచు కడుపులో ఆమ్లము కూడియుండుటవల్లనే వచ్చునని వైద్యశాస్త్రవిత్తా ఋజువు కాలేదనవచ్చు. కాబట్టి మీకు అజీర్ణము, పైత్యరసము, వాయువు, గుండెమంట, జలరము లేక తత్సంబంధమైన జీర్ణకోశ వ్యాధులతో రాత్రులు నిద్రాభంగం కలుగుచుండిన ఈ పనిచేయండి. మీ వద్దనున్నదా ఒకసీసా "బైసురేటెడ్" మగ్నీషియాను "Bisurated" Magnesia తెచ్చుకొనండి. ఒక డెమిచాడు నీళ్లలో వేసుకుని పుచ్చుకొనండి లేక 4, 5 బిళ్లలు మింగుకొనండి. అంతటితో మీ కడుపులోని అధిక ఆమ్లం పనుపడును. కడుపులో మంట అదుపుకును. ఈ మెగ్నీషియా దు మ భోజనానంతరం ప్రతిసారి కొంత కాలం పుచ్చుకొనండి. "బైసురేటెడ్" మెగ్నీషియా "Bisurated" Magnesia మీకు ప్రాప్తిగా నుండుచున్నది. No. 2

BISMAG
REGD TRADE MARK

"బైసురేటెడ్" మగ్నీషియా (జుష్టంగా విస్మాగ్)

దానిని అంతమొందించును!

ప్రస్తుతం మార్కెటులు "బిస్మాగ్" నుగ్గు బదులు యుద్ధకాలపు ప్యాకింగులో అమ్మబడుచున్నది. మీరు కొనే ప్రతి సీసాపైన "బిస్మాగ్" పేరు చదవదగియుండా వున్నది లేనిది గమనించుడు.

సీసాలు: చిన్నవైనవి రు. 1-2-0, పెద్దవైనవి రు. 2-4-0 కంటె హెచ్చు చెల్లించవద్దు.

విస్మాగ్ లిమిటెడ్, గ్రేవస్ రోడ్డు, లండన్, ఎన్. 16.



కండరాలను, నరాలను బలపర్చుటలో ప్రత్యక్షమైన జీవామృతం, లభించుచుండుటచే, కుంటువడని శక్తితో జీవిత యాత్రను గడపగలుగునట్లు చేసింది. గత అర్ధశతాబ్దంనుండి పేరు ప్రఖ్యాతులు నంపాదించిన జీవామృతం అందరికీ యేరాలముగనూ పునర్యౌవన ప్రదాయనమై గలుగజేయుటలో ప్రప్రథమమై యున్నది.

ఆయుర్వేదాశ్రమం (స్థాపితం: 1898 మద్రాసు.

రుమేనియాకు హెచ్చు ఉపద్రవం

సోవియటు సేనావాహినులు అడ్డుటకు శత్రు ప్రయత్నం

మాస్కో, మే 12:

నేటి సోవియటు ప్రకటన యిలా దెలుపుచున్నది: నీస్టరునది కడివైపున టిరాస్పాల్ వాయవ్యములో శత్రువు మే 12 తేదీని విశేష కౌంటర్లు టాంకుల సహాయంతో అనేకమార్లు జరిపిన దాడులను మన సేనలు ప్రతిఘటించెను.

సెబాస్టపోలు ప్రాంతంలో 20 వేల జర్మనులు హతమార్చబడిరి. 24 వేలకు పైగా ఖైదీలుగా చిక్కిరని మాస్కో రేడియో యీ రాత్రి ప్రకటించెను.

దిగువ నీస్టరులో సోవియటు అగ్రసేనలపై జర్మనుసేనావాహినులు సాగించిన బలీయమైన తిరుగుదాడులలో శత్రువు అపారనష్టం పొందెను. జర్మనులు సెబాస్టపోలును గోల్పోయిన కారణమున వారికడ్డ ప్రతీకారముగా కాబోలు తిరుగుదాడి సాగింప యత్నించిరి. రుమేనియాకుగాను ఏకణమైనా ప్రారంభించకానున్న యుద్ధమును ఆలస్యమొనర్ప శత్రువు యీ ఎత్తుల నవలంబిస్తున్నట్లు ఎంచవచ్చును.

బెస్సరేబియా ఆయువు పట్టు శిబిరమైన కిస్సినేవును పట్టుకొని గలాట్జు మీదుగా నల్లి సముద్రం కోస్తా ప్రదేశముపై విజృంభించటానికి సోవియటు సేనలు ఒక సెలపాటు సర్వాయత్తమై యున్నవి. రాయిటరు.

జర్మనీ నూతన కేంద్రములపై ప్రచండ దాడి

లండను, మే 12:

దాదాపు రెండు వేల విమానములు జర్మనీవారి ప్రధాన నూతన ఉత్పత్తి కేంద్రములను నుగ్గు నుగ్గు చేసెను. దాదాపు వేయి బాంబర్లును, వేయి ఫైటర్లును ఈ దాడిలో పాల్గొనెను. ఈ లక్ష్యప్రాంతములలో మూడు యిదివరకు విమాన దాడులకు గురియైయుండెను. రాయిటర్.

జర్మనీ రేడియో ప్రకటన

లండను, మే 13:

జనరల్ ఆలెగ్జాండర్ సేనలు లిరీలో యలో అనేక ప్రదేశాలలో భేదించుకు వచ్చినవని జర్మనీ రేడియోలో ప్రకటించారు. గస్తావ్ రక్షణశ్రేణిలో పడమటి కొనలో ఒక గోడను కొన్ని చోట్ల ధ్వంసం చేసినవనీ, అన్ని కక్ష్యలలో మిత్రబలపురోగమనం సంతృప్తికరంగా సాగుతున్నదనీ రాయిటర్ విలేఖరి కడపటి వార్త.

మిత్రబలముల కొత్త ఆయుధం

లండన్, మే 12:

దండయాత్రా బలనిన్యాసాలను నేడు కెనడా ప్రధానితో కలిసివెళ్లి చర్చిల్ తనిఖీచేశాడు. రోమెల్ 'అట్లాంటిక్ గోడ'ను పగలగొట్టే ఒక కొత్త ఆయుధ ప్రయోగ ప్రదర్శనాన్ని ఆయన తిలకించి వచ్చాడు.

కెన్యాలో మిడతలదండు ఉపద్రవం

నైరోబి, మే 12:

కెన్యాలో యీసంవత్సరం మిడతల దండు ఉపద్రవం అతిఎక్కువగా నున్నది. చరిత్రలో యింత ఎక్కువభాగ యీమిడతలవల్ల మరెప్పుడూ కలుగలేదు. ఈమిడతలదండును సంహరించే కార్యము సాగించుటకు ఆఫ్రికా ఆర్మీనీయాసేనలు పరస్పరము సహకారమొనగుటకు అంగీకరించినవి. రాయిటరు

సిమ్లా-కాల్కా రెయిలు మోటారు దోపిడి కేసు

ముద్దాయికి మరణదండన

సిమ్లా, మే 12:

సిమ్లా - కాల్కా రెయిలు మోటారు దోపిడి కేసులో నేడు అంబాలా సెషన్సు జడ్జి తీర్పు చెప్పెను. ఈ కేసులో ముద్దాయి అబ్దుల్ రహీం అనువాడు. ఈతనిపై ఐ. పి. సి. 302/34, 307/34 394/397 సెక్షనల క్రింద నేరము మోపియుండిరి. ముద్దాయి నేరము చేసెనని జూరీయందలి అధికసంఖ్యాకులు గావించిన నిర్ణయముతో ఏకీభవించి న్యాయమూర్తి ముద్దాయికి మొదటి సెక్షను క్రింద మరణదండనము, తక్కిన రెండు సెక్షనుల క్రింద చెరి 10 సం॥ కఠిన ఖైదు విధించెను. న్యాయమూర్తి ముద్దాయికి శిక్ష విధించుచుయది దారిదోపిడికి సంబంధించిన కేసనియు, చాలమంది హత్యగావింపబడిరనియు, చాలమందికి గాయములు తగిలెననియు చెప్పెను

1942 సం॥రం జూన్ 8 తేదీన సిమ్లా-కాల్కా రెయిలుమోటారును అగ్గల్ కాల్కా రైల్వేస్టేషనులమధ్య ఆపి దానియందలి వారిపై తుపాకులు కాల్చిరి. అప్పుడు మస్టరు ఐరోపీయులు, భారతీయులను మోటారుడ్రయివరు కాల్చి చంపబడిరి. మరి యిద్దరు ఐరోపీయులు గుండుదెబ్బలవల్ల తరువాత మరణించిరి. ఇంకా యిద్దరు ఐరోపీయులకు గాయములు తగిలెను. అ. ప్రె

అధికలాభాల ఆర్డినెన్సు

నగరవర్తకుల విమర్శలు

మదరాసు, మే 12:

నిన్న సాయంత్రము ఆంధ్ర వాణిజ్య సంఘ భవనములో శ్రీ బి. వి. పెట్టిగారి అధ్యక్షతన జరిగిన నగరవర్తకుల సమావేశంలో అక్రమనిలవ అధికలాభాల నిరోధపు ఆర్డినెన్సుపై తీవ్ర విమర్శలు గావింపబడెను

వాణిజ్యసంఘ కార్యదర్శి శ్రీ ఎతిరాజులుచెట్టిగారు సభ్యులకు స్వాగతమొసగుచూ అక్రమనిలవ అధికలాభాల ఆర్డినెన్సు స్పష్టముగా లేకన్నందున వర్తకులు యిబ్బందులకు పాలగుచున్నారనియు కేంద్రప్రభుత్వ ఉత్తరువులకు రాష్ట్రీయ ప్రభుత్వ ఉత్తరువులకు వ్యత్యాసముండుటవల్ల తమ కష్టాలు యింకా మరింత ఎక్కువగుచున్నవనియు చెప్పిరి.

శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు సమావేశ ప్రారంభోత్సవం జరుపుతూ ఆర్డినెన్సుమూలమున వర్తకులు పడుచున్న అగచాట్లను వివరించిరి. బరువస్తువు దినమతి ధరకు 20% కంటె ఎక్కువలాభం పుచ్చుకోరాదని ప్రభుత్వం విధించియున్నదనియు ప్రస్తుతం యీ హెచ్చుధరల రోజులలో యీమాత్రం లాభం చాలటం లేదనియు, ప్రభుత్వవారు అన్ని సరకులకు గోడౌనులను నిర్మాణించితే వర్తకులకు సులభముగా వ్యాపారం సాగిపోవున యులేకపోతే అవసరముగా ప్రాపిక్యూషన్‌కు గురి కావలసి యుండునని యు వారు నుడివిరి.

తరువాత కొందరు వర్తకులు యీ ఆర్డినెన్సు విషయమై విమర్శలు గావించిన మీదట గాంధిమహాత్ముని విడుదలచేసినందుకు ప్రభుత్వమునకు కృతజ్ఞత దెలుపుతూ యితర నాయకులనుకూడా వదలవలెనని తీర్మానంగా వింపబడెను

సరకులకు 20% లాభం గ్రస్తుత హెచ్చు ధరలకాలములో చాలుటలేదనియు, యింకా కొంత ఎక్కువలాభమును వర్తకులు పుచ్చుకొనుటను ప్రభుత్వం అనుమతించాలనియు, అన్ని వస్తువులకు గరిష్ఠ ధరలు నిర్ణయింపబడవలెననియు, అలా జరిగేవరకు యీ ఆర్డినెన్సు క్రింద ప్రాసిక్యూషన్లు చేయరాదనియు కోరుతూ తీర్మానాలు గావింపబడెను.

ఆంధ్ర ప్రచారిణీ లిమిటెడ్

పై గ్రంథమాల రిజిస్టర్డు ఆఫీసు ప్రారంభోత్సవం రాయపేట 172 నెం. భవనంలో శ్రీ చిచ్చు జగన్నాథదాసుగారునిన్న సాయంత్రం జరిపారు. గ్రంథమాల అధ్యక్షులు శ్రీ బుర్రుసు సాంబమూర్తిగారు మేనేజింగు ఏజెంటు బాలాంత్రపు సత్యనారాయణగారలు స్వాగతమిచ్చారు. స్థాపకులలో ఒకరైన శ్రీ బాలాంత్రపు వంకట్రావుగారు సభ నలంకరించారు. శ్రీ జగన్నాథదాసుగారు ఆంధ్రసాహితీ వికాసానికి ఇట్లాంటి గ్రంథమాలలకు ప్రజలు ప్రోత్సాహం ఇవ్వవలెనన్నారు. ఉపాధ్యక్షురాలు శ్రీ దుర్గాబాయిగారి వందనాలు తెలిపారు. శ్రీ సాంబమూర్తి, కొమరాజు, కృష్ణశర్మ ఇత్యాది ప్రముఖుల కావ్యపఠనంతోనూ వైశాఖ పూజతోనూ సభ ముగిసింది.

గత సంవత్సరము లక్ష మరణములు

గత సంవత్సరము కలరా మద్రాసు రాజధాని యందలి మలబారు, కుర్గ, దక్షిణ జిల్లాలలో తీవ్రంగా చెలరేగెను. ఇప్పుడు రాష్ట్రములో అంటువ్యాధులు లేమియు లేవు అని అధికారిత్వా తెలియుచున్నది. గత సంవత్సరము కలరావల్ల ఒక లక్షపైగా మరణించిరి. 1942 సం॥ జులైనుండి ఈ సంవత్సర ప్రారంభమువరకు ఈ వ్యాధి తీవ్రరూపమున చెలరేగెను. ఒక్క 1943 సం॥ లో 85 లక్షల మందికి టీకాలు వేసిరి. మనకు కావలసినంత రసి స్థానికముగా ఉత్పత్తియయ్యెను.

హైకోర్టు క్రిమినలు సెషన్సు

మదరాసు హైకోర్టు మూడవ క్రిమినలు సెషన్సు, ఆగస్టు 7 వ తేదీని ప్రారంభమగును.

నావికులకు జరిమానా

మే 11 వ తేదీ రాత్రి మూటురోడ్డులో నొక హోటలు నందు తప్పతాగి అల్లరి చేశారను నేరమునకై జాన్ కెరన్సు అను వానికి యిరువురు నావికులకు రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు చెరీ రూ 15 జరిమానా విధించెను. ముద్దాయి లందరు నేరం ఒప్పుకొన్నారు.

"ఉత్తమి"

"ఉత్తమి" తమిళ చిత్రం క్రిందటివారం క్రాకటాకీసులో ప్రారంభమైంది. ఇతివృత్తం బాల్యవివాహానికి, వరసల్కానికి సంబంధించినది దర్శకుడు ఆర్. ప్రకాశ్ లక్ష్మణన్. లక్ష్మీనాయకా నాయకలు కాళీత్నం హాస్యనటన చూడదగింది.

ఎమెరీ చెప్పింది సత్యాసత్యం!

ఔషధవ్యాపార ప్రముఖుని ప్రకటన

బొంబాయి, మే 13:

ఔషధము నుపయోగించి కామన్సు సభలో ఎమెరీ చెప్పినమాటలో నిజం ఉబద్ధకలగాపులగం అని అఖిలభారత ఔషధవ్యాపారమండలి అధ్యక్షుడు వి యన్. శర్మ నేడు ప్రకటించెను.

ఆస్పత్రులలో మందులు లేవని వైద్యులకు, ప్రజలకు స్పష్టంగా తెలుసును; అయిదుదం, నుండి నిర్ధేశమాత్రమే విస్తారంగా లభ్యమవుతవని అందరికీ తెలిసినవిషయమే నని ఆయన ప్రకటించాడు.

క్వినైన్ అసలు లేదు; అమెరికానుండి నౌకలలో రవాణాకు మలేరియా విరుగుడు మందులు సిద్ధంగా వున్నప్పటికీ, వాటిని తెప్పించుకోడానికి వ్యాపారస్థులకు అధికారులు అనుమతి నివ్వలేదని ఆయన తెలియజేశాడు.

పాఠశాలగ్రంథాల ఆపుదల

కరాచీ, మే 13:

విద్యార్థులు రాజకీయ వ్యవహారములలో పాల్గొనరాదను కారణమున సింధు ప్రభుత్వము వారు పాదక్‌పూరు హైస్కూలు గ్రాంటును ఆపివేసిరి.

ఇట్టి కారణములకే తమ పాఠశాల గ్రాంటుగూడ యెందుకు ఆపరాదో తెలుపవలసినదని మరియొక పాఠశాల నిర్వాహకులకు ప్రభుత్వమువారు నోటీసిచ్చిరి.

కాంగ్రెస్ ఉద్యమములో పాల్గొనినందుకుగాను సింధు విద్యాశాఖాధికారి నిలీక్ సింగు అనువాని విద్యార్థి వేతనమును రద్దు చేసెను. యు ప్రె.

ఆర్. ఎస్. పండిట్ ఆస్తి తగాదా

అల్లాబాద్, మే 13:

ఆర్. ఎస్. పండిట్ ఎల్లాంటి విలువ వ్రాయకుండా చచ్చిపోయినందువల్ల తన భర్త ఆస్తికి తనను వారసురాలుగా ప్రకటించాలని అల్లాబాదు జిల్లాకోర్టులో విజయలక్ష్మి వేసిన దరఖాస్తు జిల్లా జడ్జి హరిశ్చంద్రా ఐ. సి. ఎస్‌గారి ఎదుట విచారణకు వచ్చింది. ఆస్తి విలువ రూ 1,73,634 పై చిల్లర అని అంచనా వేశారు.

ఆర్. ఎస్. పండిట్ సోదరుడు ప్రతాప్ సీతారాం పండిట్ దానికి ఆక్షేపణ దాఖలిపాడు. భారతవారసత్వచట్టం 370 38 వ సెక్షన్లక్రింద ఆమెకే ఆస్తి చెందరాదనీ, తమతండ్రి 1911 లో వ్రాసిన విల్లు ప్రకారం మిగిలిన ఆస్తి రూ 1,49,750 అని భర్త సంపాదించిన ఆస్తిలో వితంతువుకున్న హక్కుమాత్రమే ఆమెకున్నదనీ ఆమెకు పురుషసంతతి లేనందున ఆర్. ఎస్. పండిట్ సోదరుడైన తనూ కుమారులిరువురు వారసులని ప్రకటించాలని అయనకోరాడు.

ఉద్యోగవార్తలు

మదరాసు, మే 13:

డా॥ ఏ. ఏ. అప్పగిరిగారు కోయంబత్తూరు మునిసిపలు హెల్తుఆఫీసరు మే 15 నుండి రెండువారాలు సెలవొసగబడిరి. వారిస్థానే డా॥ వి. రామయ్యగారు అక్కడ రిజర్వు హెల్తుఆఫీసరుగా నియమింపబడిరి. శ్రీ అప్పగిరిగారు తిరిగి రాగానే డా॥ రామయ్యగారు, రాజమండ్రి పుష్కరం ప్రత్యేక హెల్తుఆఫీసరుగా వెళ్తారు. డా॥ మిసిస్ యల్. యన్. వి. చిన్నప్పగారు పబ్లికు హెల్తుఅసిస్టెంటు డైరెక్టర్గా మే 15 నుండి ఒక నెలరోజులు సెలవొసగబడిరి.

లైసెన్సు లేక బియ్యం తెచ్చినందుకు జరిమానా

చిన్నప్పను అను 30 యేండ్ల వాడు చెంగల్పట్టునుండి మదరాసు నగరంలోకి లైసెన్సు లేకుండా బియ్యం తెచ్చాడను నేరానికై యీదినం రెండో మేజిస్ట్రేటు జయరామ నాయుడుగారు ముద్దాయికి రూ 15 జరిమానా, దానిని చెల్లించకపోతే 10 రోజుల కఠిన శిక్ష విధించిరి. చిన్నపాణ్ణు అను వామెపై అదేవిధమైన నేరమునకుగాను రూ 5 జరిమానా దానిని చెల్లించకపోతే ఒకవారం విడిశిక్ష విధింపబడెను.

కీ॥ శే॥ వి. ఎస్, రామస్వామి శాస్త్రిగారు

రైటానరబిల్ శ్రీనివాస శాస్త్రిగారి సోదరులును, స్పెషల్ ప్రెస్ అడ్వయిజరును, అగు శ్రీ వి. ఎస్. రామస్వామి శాస్త్రిగారు నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు జనరల్ ఆసుపత్రిలో మరణించిరి. వీరికి ఒక కుమారుడును, ఇద్దరు కూతుళ్లు వున్నారు. 26 ఏండ్లు వీరు "హిందూ" సంపాదకీయవర్గంలో పని చేశారు. అక్కడ వుద్యోగంనుంచి విరమించాక మద్రాసు ప్రభుత్వంవారు వీరిని స్పెషల్ ప్రెస్ అడ్వయిజరుగ నియమించారు.

కాంగ్రెస్ డిటెన్యూల సమాధానములు

సంతృప్తికరముగా లేవట

బొంబాయి, మే 12:

క్రొత్త ఆర్డినెన్సనుసరించి సం॥ రా॥ చెరసాలలు యందలి కాంగ్రెసుడిటెన్యూల కందజేయబడిన వార్జిషీట్లకు వారంపిన ప్రత్యుత్తరములు సం॥ రా॥ల ప్రభుత్వమునకందరని తెలియుచున్నది. డిటెన్యూలలో అధికసంఖ్యాకులు పంపిన సమాధానములు సంతృప్తికరముగా లేవనుగూడ తెలియుచున్నది. ఐనను డిటెన్యూలలో ఒక్కొక్కరి కేసును అప్పటప్పుడు ప్రభుత్వమువారు పునర్విచారించుచునే యుందురు సం. రా. చెరసాలలయందలి సెక్యూరిటీ ఖయిదీల మొత్తం సంఖ్య 1109 అని తెలియుచున్నది. ప్రస్తుతము బేలీ జైలులో డిటెయినుగా చేయబడియున్న మాజీ రెవిన్యూ మంత్రి రాఫీ మహమ్మద్ కిద్వాయీగారి తూకము కొంచెము తగ్గెనని తెలియుచున్నది. వారికి వైద్యసహాయము లభించుచున్నది. వారి ఆరోగ్యము విషయమై ఆందోళన జెందవలసిన అవసరము లేదు. అ. ప్రె

సింహళమున భారత వర్తకుల కష్టములు

వాణిజ్యసభ్యునికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 13:

సింహళము బట్టలవర్తకసంఘము, దక్షిణ ఇండియా బట్టలసంఘము, దక్షిణ వర్తకసంఘము (కొలంబో)ల తరపున నొక రాయబారవర్గ మక్కడికంపి, నేడు భారత ప్రభుత్వవాణిజ్యసభ్యుడగు సర్ అజీజుల్ హక్‌గారిని దర్శించిరి.

సింహళ ప్రభుత్వమువారి పుడు అమలు జరుపుచున్న బట్టకంట్రోలు నిబంధనలవలన, భారతీయవర్తకులు లీ వ్యాపారమునుండి వెడలగొట్టబడుచున్నారనియు, అనేక వర్షములుగానీ వ్యాపారాభివృద్ధికి తమ ధనమును శక్తిని అంతను వినియోగించి కృషిసల్పిన భారతీయుల కిది చాల అన్యాయమనియు రాయబారవర్గము విన్నవించెను.

సింహళమునందలి ఆహారపదార్థముల దిగుమతి సంఘము తరపునను, కలకత్తాయందలి ఆహారపదార్థముల ఎగుమతి సంఘము తరపునను మరియొక రాయబారవర్గము వాణిజ్య సభ్యుని దర్శించి, గత నవంబరు నుండియు ఎగుమతులకు అధికారులు అనుమతిపత్రముల నొసగలేదని తెలియచేసిరి.

కలకత్తా వైద్యశాలలలో, 12 వ తేదీన తిండిలేక వ్యాధిపీడితులైన రోగులు 5 గురు మరణించిరి. క్రొత్తగా 26 మంది చేర్చుకొనబడిరి.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 13.

న్యూయార్కు ప్రత్తి: మే 21.09/21.09 జూలై 20.55/20.56। అక్టోబరు 19.86 19.88 డిసెంబరు 19.60/19.60 జనవరి 19.52/19.52 మార్చి 19.37 / 19.37 మిడ్లింగ్ హూస్టన్ 21.50

జూలై (గరిష్టధర) 20.56
(కనిష్టధర) 20.50

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20.50
నిన్న ,,	20.60
నేటి ముగింపు వెల	20.55
నిన్న ,,	20.52

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం.యస్.యం. రైల్వే

1944 సం॥ ఏప్రిల్ నెల 1-వ తేది

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	సా. 6.0	ఉ. 9.20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెసు	ఉ. 7.50	రా 7.35
వాల్తేరు ప్యాసింజరు	ఉ. 8.50	ఉ. 11.45
,, ప్యాసింజరు	సా. 6.30	రా. 7.25
బొంబాయి మెయిలు	రా. 9.0	ఉ. 7.5
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 7.30	రా 6.55
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9.50
బెంగ్లూరు మెయిలు	రా. 8.20	ఉ. 6.30
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 10.35	మ. 5.30
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6.0	రా. 10.0
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9.10	ఉ. 5.40
అరక్కోణం ప్యాసింజరు	సా. 5.50	—

సెంట్రల్ యస్. ఐ. రైల్వే

నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 8.5	ఉ. 6.50
మలకొ. ఎక్స్‌ప్రెస్	రా. 7.10	ఉ. 7.20
ఎగ్మూరు ఇండోసిలోనుఎక్స్‌ప్రె	రా. 8.20	ఉ. 7.45
తిరుచినాపల్లి ప్యా॥	ఉ. 8.0	సా. 7.20
మధురపాల్కె-ప్యాసిం	రా. 10.50	ఉ. 6.5
కాగ్డుతైను తిరువేంద్రంఎక్స్‌ప్రెస్	రా. 7.30	ఉ. 7.0
బీచి కంజీవరంప్యాసింజరు	సా. 5.10	ఉ. 9.30

మహామ్స్ పిల్సు

అసలైన దాంపత్యసౌఖ్యమునకు

వానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒకపెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామ్స్ వైట్ పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

విశ్వాసము పురిగొల్పు యథార్థసంగతులు

ఇరవది మూడవ త్రైవార్షిక అంచనా నివేదికవల్ల

మరణముల అనుభవములో మంచి అభివృద్ధి

ఖర్చుల దామాయిషాలో తగ్గుదల గోచరించినవి.

కంపెనీ ఆస్తులను 8% వడ్డీ చొప్పున అంచనా చేయగా త్రైవార్షికానికి నికరలాభాలు రూ. 1,50,88,092

అందువల్ల పాలసీదారుల రిజర్వులు రూ 54 లక్షలకు పెరిగినవి.

డిక్లేరు చేయబడిన బోనసులు
పూర్తి జీవిత భీమా పాలసీలకు రూ. 1000 లకు సంవత్సరానికి రూ. 12.8-0.
ఎండోమెంటు అస్యూరెన్సుపాలసీలక్రింద రు 1000 లకు సంవత్సరానికి రూ. 10-0-0 లు.

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.

స్థాపితము. 1874. హెడ్డాఫీసు: బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీయన్ ఫీఫ్. జి.టి. మద్రాసు. "గ్రేస్ విల్లా", స్టేవన్ రోడ్డు, గుంటూరు.

బెంగుళూరు ప్రావిడెంట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్, లిమిటెడ్.

హెడ్డాఫీసు: "ఏషియాటిక్ బిల్డింగ్సు" బెంగుళూరు సిటీ.

మైసూరుసంస్థానములో మిక్కిలి యభివృద్ధి జెందుచున్న ప్రావిడెంటు ఆఫీసు ఈ గడ్డురోజులలోగూడ కంపెనీ

పది లక్షలకు పైగా వ్యాపారము జరిపియున్నది

ఇదివరకే 2,200 మంది పాలిసీహోల్డర్లు లాభములను పొందుచున్నారు

జీవితనిధి సుమారు 60% హెచ్చినది. హెచ్చినవ్యాపారము 100%

మంచి పలుకుబడిగల ధనవంతులు డైరెక్టర్లుగా నున్నారు

ఏజంట్లకు వంశపారంపర్యముగా కమీషను యివ్వబడును.

కావలెను

సెలకు రు 30/-ల జీతము రు 15/-ల అలవెన్సుపైన దత్తమండలములు మినహా ఆంధ్రజిల్లాలలోని, ప్రతి తాలూకాకును, హైదరాబాదు సంస్థానమునకును తాలూకాయేజంట్లు కావలెను.

వివరములకు వ్రాసికనుగొనుడు.

జ్ఞప్తి పరచుట

—మీమైరులు విశేషంగా పెడిపోకుండావుంటే, వాటికి తిరిగి ట్రెడింగ్ చేయించవచ్చునని మీకు జ్ఞాపకమొనర్పనిండు.

మొట్టమొదట మీరు పర్మిటు సంపాదించుకోవలెను. మైరుకుబదులు ఇంకొక క్రొత్త మైరు చేయించుకోటానికంటె మైరుకు రీట్రెడింగు చేయించుకోటానికి పర్మిటు సులభంగా దొరుకుతుంది. అంతే కాకుండ అది మీకే లాభకారిగా వుంటుంది. రీట్రెడింగుఖర్చులు క్రొత్త మైరు ఖరీదుకంటె చాల తక్కువ.

THE MARK OF SERVICE

1T21

INDIA TYRES
worthy of your good care
INDIA TYRE & RUBBER COMPANY (INDIA) LTD.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు విల్లాపావయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టరీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండాళ్ గీధి, తెప్పకుళం.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras.